అంధత్వ నిర్మూలన కోసమే కంటి వైద్య శిబిరం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

అంధత్వ నివారణ కోసమే రాష్ట్ర ప్రభుత్వం కంటి వెలుగు వైద్య శిబిరాలను నిర్వహిస్తుందని మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం స్థానిక 21వ వార్డులో కౌన్సిలర్ గాయత్రి భాస్కర్‌తో ఏర్పాటు చేసిన శిబిరాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మెన్ జక్కుల నాగేశ్వరరావు, కౌన్సిలర్లు అమరబోయిన సతీష్, ఒరుగంటి నాగేశ్వర్‌రావు, గంగరాజు, ములకలపల్లి రామ్‌గోపి,వైద్యసిబ్బంది పాల్గొన్నారు.



అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి

1

బుధవారం 01 ఫిబ్రవరి 2023

వివక్ష చూపితే చర్యలు తప్పవు

నవతెలంగాణ-గరిడేపల్లి

సహపంక్తి భోజన కార్యక్రమాల్లో, దేవాలయాలలో ఏమైనా కులవివక్ష జరిగితే చర్యలు తప్పవని తహసీల్దార్ శేషగిరిరావు, ఎస్ఐ కొండల్‌రెడ్డి అన్నారు.మండలపరిధిలోని రాయినిగూడెం గ్రామంలోని హరిజనకాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఏమైనా ఎవరైనా కులం పేరుతో దూషించినచో, గ్రామంలో రెండు గ్లాసుల విధానం జరిగినా తెలియచేయాలన్నారు.అనంతరం కల్యాణలక్ష్మీ, రేషన్‌కార్డులు, పెన్షన్లు, బాల్యవివాహాల గురించి చర్చించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దోసపాటి స్వరూపభిక్షం, ఎంపీటీసీ బల్గూరి సందీప్, వార్డ్ సభ్యుడు మల్లెంపల్లి శివభిక్షం, వీఆర్ఏ విజయలక్ష్మి, గ్రామస్తులు పిడమర్తి నాగరాజు, వెంకన్న, సుధాకర్, తిమోతి, ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ

● మన ఊరు మనబడి కింద ఆధునికరణ ● నత్త నడకన కొనసాగుతున్న పనులు ● సిద్ధమైన పాఠశాలలు నేటి నుంచి ప్రారంభం

ప్రభుత్వ పాఠశాలను ఆధునీకరించి బలోపేతం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించింది. అందులో భాగంగానే మన ఊరు- మనబడి పథకానికి శ్రీకారం చుట్టింది. ఉమ్మడి నల్గొండ జిల్లాలో విద్యార్థులు బాగా ఉన్న పాఠశాలలను ఎంపిక చేశారు. ఈ పాఠశాలను పూర్తిగా ఆధునీకరించనున్నారు. పాఠశాలలో తరగతి గదిలో నిర్మాణం, చిన్న, పెద్ద రిపేర్లు, మంచినీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు, పాఠశాల ఆవరణలో మొక్కల ప్లాంటేషన్ ఏర్పాటు చేస్తున్నారు. తరగతి గదిలో విద్యార్థులు అణువుగా కూర్చునేందుకు డ్యూయల్ డేస్ బెంచీలు, గ్రీన్ చాక్ బోర్డు ఏర్పాటు చేస్తున్నారు. పాఠశాలను రంగులతో వివిధ బొమ్మలను ఆర్టిస్టు చేయించి అధునాతనంగా మారుతున్నారు. విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఆసక్తి పెంచే విధంగా పాఠశాలలను రూపు దిద్దుతున్నారు. దీంతో ప్రభుత్వ పాఠశాలకు మహర్దశ కలిగి అధునాతన పాఠశాలగా మారనున్నాయి.



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఉమ్మడి నల్గొండ జిల్లాలో మన ఊరు -మనబడి పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలలకు గత సంవత్సరం డిసెంబర్ నెలలో ఆధునీకరణ పనులు ప్రారంభించారు. దీనిలోని మండలానికి రెండు మోడల్ పాఠశాలలో ఎంపిక చేసి వాటిని కూడా ఆధునీకరిస్తున్నారు. ఎంపికైన పాఠశాలలు మార్చి చివరి నాటికి ఆధునికరించాలని ప్రభుత్వం ఆదేశించింది. కానీ ఇప్పటి వరకు కొన్ని పాఠశాల మాత్రమే ఆధునీకరణ పూర్తయ్యాయి. ఆధునీకరించిన పాఠశాలను నేటి నుంచి మంత్రులు, ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభించనున్నారు.



నల్గొండ జిల్లాలో మొదటి విడతలు మన ఊరు మనబడి కింద 517 పాఠశాలను ఎంపిక చేశారు. ఇందులో మండలానికి రెండు పాఠశాల చొప్పున జిల్లాలోని 62 మోడల్ పాఠశాలలు ఉన్నాయి.. దీనుగాను 119.20 కోట్లు నిధులు మంజూరు చేశారు. ఇప్పటివరకు జిల్లాలో 19 పాఠశాలలు పూర్తయ్యాయి. మిగిలిన 398 పాఠశాలలో పనులు కొనసాగుతున్నాయి. మిర్యాలగూడ మండలంలో 31 పాఠశాలను ఎంపిక చేశారు.

సూర్యాపేట జిల్లాలో మొత్తం 950 పాఠశాలలు ఉన్నాయి.వాటిల్లో మొదటి విడతగా 329 పాఠశాలలు ఎంపిక చేశారు. అందులో 92 పాఠశాలల ప్రాజెక్టు వర్క్ పూర్తి అయింది. కాగా 92 పాఠశాలలో కేవలం ఆరు పాఠశాలలకు మాత్రమే మొదటి విడతగా 10శాతం చొప్పున నిధులు విడుదల అయ్యాయి.మిగిలిన 86 పాఠశాలల నిధుల విడుదల బ్యాంకు ల వద్ద పెండింగ్ లో ఉన్నాయి. ఇంకా 237 పాఠశాలల ప్రాజెక్టు వర్క్ ప్రాస్సెస్ లో ఉంది.

యాదాద్రి భువనగిరి జిల్లాలో ఫేస్ వన్ కింద మన ఊరు మనబడి ప్రాజెక్టు కింద 251 పాఠశాలలు ఎంపిక చేశారు. అందుకోసం రూ.50.2 కోట్లలను మంజూరు చేశారు. అందులో ఆరు పాయింట్ 15 కోట్ల నిధులు విడుదలయ్యాయి. 26.85 కోట్లు ఫర్నిచర్ పెయింటింగ్ గ్రీన్ షాప్ బోర్డ్స్ డిజిటల్ ఎడ్యుకేషన్ కోసం కేటాయించారు. ఆలేరు 11 పాఠశాలలకు గాను 247.5, ఆత్మకూరు మండలం 10 పాఠశాలలకు 166.42, బొమ్మలరామారం 19 పాఠశాలలకు 270.43, గుండాల తొమ్మిది పాఠశాలకు 245.6, తుర్కపల్లి 20 పాఠశాలలకు 296.42 లక్షలు, మోటకొండూరు ఏడు పాఠశాలకు 116.94 లక్షలు, రాజాపేట 14 పాఠశాలకు 265. 59, యాదగిరిగుట్ట 16 పాఠశాలకు 449.54 లక్షలు, భువనగిరి నియోజకవర్గంలో భువనగిరి 25 పాఠశాలలకు 756.53, బీబీ నగర్ 19 పాఠశాలలకు 378.72, పోచంపల్లి 13 పాఠశాలకు 39.98, వలిగొండ 19 పాఠశాలలో 367.93, చౌటుప్పల్ 19 పాఠశాలకు 323.4, నారాయణపూర్ 16 పాఠశాలకు 157.7, రామన్న పేట 15 పాఠశాలకు 305, అడ్డగూడురు 9 పాఠశాలకు 128. 16, మోత్కూరు 10 పాఠశాలకు 187, మొత్తము 251 పాఠశాలకు 52.16 లక్షల మంజూరు కాగా అందులో 615.15 లక్షలు నిధులు విడుదలయ్యాయి. నేడు భువనగిరి పట్టణకేంద్రంలోని గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలను ఎమ్మెల్యే కలెక్టర్ ప్రారంభించనున్నారు.

నత్త నడకన సాగుతున్న పనులు

మన ఊరు -మన బడి పథకం కింద ప్రభుత్వ పాఠశాల ఆధునీకరణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. ఈ విద్యా సంవత్సరం చివరి నాటికి పాఠశాలల ఆధునీకరణ పూర్తి చేయాలని ప్రభుత్వం ఆదేశించిన ఆ మేరకు పనులు సాగడం లేదు. నల్గొండ జిల్లాలో కేవలం 19 పాఠశాల మాత్రమే ఆధునీకరణ పనులు పూర్తయ్యాయి. మరమ్మత్తుల పనులు వేగవంతం చేయాలని అధికారులు నిత్యం ఆదేశిస్తున్న ఆ మేరకు పనులు సాగడం లేదు. ప్రధానంగా మరమ్మతులకు అవసరమైన ఇసుక కూడా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్నప్పటికీ పనుల్లో వేగవంతం కనిపించడం లేదు. ప్రధానంగా ఆధునీకరణ పనులకు అవసరమైన నిధులు మంజూరు కాకపోవడమే కారణమని విద్యాధికారులు పేర్కొంటున్నారు.

నేటి నుంచి పాఠశాలలకు ప్రారంభోత్సవాలు

ఆధునీకరించిన పాఠశాలలను నేటి నుంచి ప్రారంభోత్సవాలు చేయనున్నారు. ఆయా నియోజకవర్గాలలోని ఎమ్మెల్యేల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు చేయనున్నారు. నల్గొండ జిల్లాలో మొత్తం 19 పాఠశాలలు ఆధునీకరించగాఇందులో 13 పాఠశాలలు ఈ నెల 1న, ప్రారంభించనున్నారు. మరో ఆరు పాఠశాలల్లో ఈ నెల2న ప్రారంభించనున్నారు. సూర్యాపేట జిల్లాలో కేవలం 6 పాఠశాలలే పూర్తయ్యాయి. ఈ పాఠశాలలో నేడు ప్రారంభించనున్నారు. అదేవిధంగా యాదాద్రి భువనగిరి జిల్లాలో కూడా ఆధునీకరించిన పాఠశాలలను ప్రారంభిస్తారు.

ప్రతిష్ట కార్మికులకు కార్మికశాఖ మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి

● కార్మికులను పనుల్లోకి తీసుకోవాలి

● సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య



నవతెలంగాణ-చౌటుప్పల్

ప్రతిష్ట కార్మికులకు కార్మికశాఖ మంత్రి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, తక్షణమే కార్మికులను పనుల్లోకి తీసుకోవాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణకేంద్రంలో సీఐటీయు జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం జిల్లా అధ్యక్షులు కల్లూరి మల్లేశం అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతిష్ట కార్మికుల వేతన ఒప్పందం కోసం సమ్మె చేసిన సందర్భంగా కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి కార్మికులకు వేతన ఒప్పందం చేస్తామని, కార్మికులందరిని పనుల్లోకి తీసుకునే బాధ్యత తమదని చెప్పి నేడు 43 మంది కార్మికులను ప్రతిష్ట యాజమాన్యం తొలగించి రోజులు గడిచినా కనీసం ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. తక్షణమే కార్మికశాఖ మంత్రి కార్మికులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, లేనియెడల పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలపైన కనీస వేతనాల కోసం ఈ నెల 12 నుండి 28 వరకు రాష్ట్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహిస్తామని తెలిపారు. ఈ యాత్రను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు. అంగన్‌వాడీ సమస్యలపై ఈ నెల 14న, ఆశాల సమస్యలపైన ఈ నెల 16న ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఎమ్‌డి.పాషా, కట్కూరి రమాకుమారి, గౌరిగె సోములు, జిల్లా సహాయకార్యదర్శులు బోడ భాగ్య, మాయ కృష్ణ, తుర్కపల్లి సురేందర్, గడ్డం ఈశ్వర్ పాల్గొన్నారు.

భూ నిర్వాసితుల పునరావాసం పై కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని బిఎన్ తిమ్మాపూర్ గ్రామ నిర్వాసితుల పునరావాసం కింద అందిస్తున్న ఆర్అండ్ఆర్ కాలనీ సర్వే నెం. 107లో విద్యుత్, నీటి వసతుల ఏర్పాట్లపై మంగళవారం కలెక్టర్ కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్లో భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, పంచాయితీరాజ్, నీటిపారుదల, ఆర్ డబ్ల్యూఎస్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆర్అండ్ఆర్ కాలనీలో ఇండ్ల నిర్మాణానికి కావలసిన విద్యుత్, నీటి వసతి కోసం టెండర్ ప్రక్రియ పనులను త్వరగా పూర్తి చేసుకోవాలని శాసనసభ్యులు పైళ్ల శేఖర్ రెడ్డి అధికారులకు సూచించారు. తిమ్మాపూర్ గ్రామంలో గల ఇండ్లకు, స్థలాలకు రావాల్సిన నష్ట పరిహారం త్వరలోనే ప్రభుత్వం నుండి మంజూరు చేయించి భూనిర్వాసితులకు చెల్లించనున్నట్టు తెలిపారు.బిఎన్ తిమ్మాపూర్ గ్రామ నిర్వాసితులకు గతంలో 655 మందికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.7 లక్షల 61 వేల చొప్పున మొత్తం 50 కోట్లు ఇవ్వడం జరిగిందని, మిగిలిన 400 మందికి మంగళవారం సాయంత్రం వరకు ఆర్ఆర్ఆర్ ప్యాకేజీ అమౌంట్ లబ్ధిదారుల ఖాతాలో జమ అవుతుందని తెలిపారు. మొత్తం 1055 మందికి పునరావాసం క్రింద హుస్నాబాదు గ్రామంలోని సర్వే నెం 107 లో ఒక్కొక్కరికి 200 గజాల చొప్పున ఇళ్ల స్థలాలను బుధవారం లాటరీ విధానం ద్వారా ఎవరెవరికి ఏ ప్లాటు కేటాయించడమనేది లబ్దిదారునికి తెలుపుతున్నామన్నారు. ఈ సమీక్షలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్ డి శ్రీనివాసరెడ్డి, భువనగిరి ఆర్ డిఓ భూపాల్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, విద్యుత్ శాఖ సూపరింటెండెంగ్ ఇంజనీరు శ్రీధర్, నీటిపారుదల శాఖ సూపరింటెండెంగ్ ఇంజనీరు శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఖుర్షీద్, పంచాయితీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వెంకటేశ్వర్లు, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మణ్, ఎంపిపి నరాల నిర్మల వెంకటస్వామి యాదవ్, తిమ్మాపూర్ గ్రామ సర్పంచ్ లత రాజు, ఎం పి టి సి ఉడుత శారద ఆంజనేయులు , ఇంజనీర్లు గిరిధర్, వెంకట ప్రసీద, మహేష్, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీఓ కార్యాలయంలో వార్షికతనిఖీ చేసిన జెడ్పీ సీఈఓ



● హాజరు, మూమెంట్ రిజిస్టార్ లేని పంచాయతీరాజ్ ఏఈకి వేతనమిస్తున్న వైనం

● ఎంపీడీఓ ఆగ్రహం వ్యక్తం చేసిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలంలోని విధులు నిర్వహిస్తూ హాజరు మూమెంట్ రిజిస్టర్ లేని పంచాయతీ ఏఈపై జెడ్పీ సీఈఓ సురేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం వార్షిక తనిఖీల్లో భాగంగా మండల పరిషత్ కార్యాలయానికి హాజరై మాట్లాడారు.మండల పంచాయతీరాజ్ ఏఈ మండల పరిషత్‌లో హాజరు, మూమెంట్ రిజిస్టర్ లేకుండా మండలం నుంచి వేతనం ఎలా తీసుకుంటున్నాడని ఎంపీడీఓపై మండిపడ్డారు.పని జరుగుతున్నట్లు సమాచారం ఇచ్చినా హాజరు కాక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.పల్లె ప్రకృతివనాల పరిరక్షణపై గ్రామ పంచాయతీలు శ్రద్ధ వహించాలన్నారు.పల్లె ప్రకృతివనాల్లో శుభ్రం చేసి నీటి సదుపాయం కల్పించాలని కోరారు.అదేవిధంగా కంపోస్టులను, శ్మశానవాటికలను వాడకంలోకి తేవాలని తెలిపారు.గ్రామాల్లో పనులు గుర్తించి ఉపాధి కూలీలకు పని కల్పించాలని తెలిపారు.మండల పరిషత్ కార్యాలయానికి 18 శాఖల అధికారులు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన పార్కింగ్‌గార్డెన్‌ను పరిశీలించారు.మండల పరిషత్ పరిధిలో ఏడాదికాలంగా నిర్వహించిన పనులు నిధుల సంబంధించిన రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. సీఈవో వెళ్లే ముందు పంచాయతీరాజ్ ఏఈ బాబురావు పరిషత్‌కు వచ్చారు.హాజరు, మూమెంట్ రిజిస్టర్ లేకుండా విధులు ఎలా నిర్వహిస్తున్నావని సీఈఓ ప్రశ్నించగా ఉన్నాయని ఏఈ బాబురావు సమాధానం ఇవ్వడంతో మండలంలో పనిచేసుకుంటూ డీఈ ఆఫీస్‌లో రిజిస్టర్లు ఎలా ఉంటాయని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇక నుండి మండలంలో విధులకు సక్రమంగా హాజరుకావాలని రిజిస్టర్లు ఇక్కడే ఉండాలని,లేనిపక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మల్సూర్‌నాయక్,ఎంపీఓ సంజీవ, దయాకర్ రెడ్డి, ప్రసాద్, స్వామి, జెడ్పీ సూపరింటెండెంట్ విజయలక్ష్మీ, బిందుమాదవి, వెంకట్, అనిఫ్, కోటమ్మ తదితరులు పాల్గొన్నారు.



పరిశ్రమల దుర్వాసనతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు

● డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్

నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా పరిశ్రమల నుండి వెదజల్లుతున్న వాయుకాలుష్యంతో ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారని డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశ్ అన్నారు. మంగళవారం చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని తంగడపల్లి గ్రామంలో డీవైఎఫ్ఐ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఉన్న పరిశ్రమల వల్ల వాయుకాలుష్యం, వ్యర్థ రసాయనాలతో ప్రజలు అనారోగ్యాల బారిన పడుతన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయ భూముల్లో పంటలు పండడం లేదని, పశువులు చనిపోతున్నాయని తెలిపారు. అనేకసార్లు పొల్యూషన్ కంట్రోల్ బోర్డు(పీసీబీ) అధికారులకు వినతిపత్రాలు ఇచ్చినా అధికారులు మాత్రం చర్యలు తీసుకోకుండా మొద్దు నిద్రలో ఉన్నారని తెలిపారు. వెంటనే కాలుష్యం వెదజల్లే పరిశ్రమలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. చర్యలు తీసుకోకపోతే పీసీబీ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సహాయకార్యదర్శి ఎమ్‌డి.ఖయ్యూమ్, పట్టణ అధ్యక్షులు దేప రాజు, ఉపాధ్యక్షులు శంకర్, విఘ్నేశ్, ప్రకాశ్ పాల్గొన్నారు.

గ్రామాలభివృద్ధికి కృషి

● ఎమ్మెల్యే భాస్కర్‌రావు



నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

గ్రామాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు.మంగళవారం మిర్యాలగూడ మండలం జంకుతండా గ్రామ పంచాయతీకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం గ్రాంట్ ద్వారా రూ.20 లక్షల నిధులతో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి, రూ.20 లక్షల రూపాయల నిధులతో నూతన సీసీరోడ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మెన్ తిప్పన విజయసింహారెడ్డితో కలిసి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసి మాట్లాడారు. సీఎం కేసీఆర్ సహకారంతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నట్టు తెలిపారు.గత ప్రభుత్వాలు గిరిజన తండాలను గాలికి వదిలేశారన్నారు. రాష్ట్రంలో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక గిరిజనతండాలను గ్రామపంచాయతీలుగా తీర్చిదిద్దడం జరుగుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మండల అధ్యక్షులు మట్టపల్లి సైదయ్యయాదవ్, సర్పంచ్ మాలవత్ రవీందర్‌నాయక్, రైతుబంధు సమితిమండల అధ్యక్షులు గడగోజు ఏడుకొండలు, గ్రామఅధ్యక్షులు భిక్షానాయక్, వార్డుసభ్యులు సైదులు, హుస్సేన్, బచ్చలకూరి శ్రీనివాస్, కొత్త వెంకటేష్, ఉప సర్పంచ్ విభూది విజయ శ్రీను, కోటయ్య, సాలయ్య, నాగరాజు, ప్రసాద్, భగవాన్, భరత్, మోతె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మాతా శిశు సంరక్షణలో అంగన్వాడీ టీచర్ల కృషి అభినందనీయం



● ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్

నవతెలంగాణ-కోదాడరూరల్

మాతాశిశు సంరక్షణలో అంగన్వాడీ టీచర్ల కృషి అభినందనీయమని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు.మంగళవారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంగన్వాడీ కార్యకర్తలతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.తన వంతు కర్తవ్యంగా అంగన్వాడీ కార్యకర్తల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానన్నారు.ప్రభుత్వం అంగన్వాడీల ద్వారా గ్రామాల్లో అందించే సంక్షేమ పథకాలను లబ్దిదారులకు చేరే విధంగా కృషి చేయాలన్నారు.పక్కాభవనాలు, మౌలికసదుపాయాల కల్పనకు కృషి చేస్తుందన్నారు.అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రం ఎమ్మెల్యేకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కవితరెడ్డి,ఐసీడీఎస్ పీడీ జ్యోతిపద్మ, బీఆర్ఎస్ మండలఅధ్యక్షులు కొండా సైదయ్య, కాసానిశ్రీనివాస్, నాయకులు కందరబోయినవీరస్వామి, కౌన్సిలర్లు కల్లూరి పద్మజ, మైసరమేష్, మాజీ జెడ్పీటీసీ శివాజీనాయక్, నాయకులు వెంపటి మధుసూదన్, తుమ్మలపల్లి భాస్కరరావు,సంపేట ఉపేందర్, నెమ్మాది దేవమని ప్రకాష్, సర్పంచ్ నర్సింహారావు,తాజ్, బత్తుల ఉపేందర్, గౌనిశ్రీనివాస్,సీడీపీఓలు విజయచంద్రిక, వెంకటలక్ష్మీ, టీఆర్ఎస్‌కేవీ నాయకులు వెంపటి గురూజీ, నిర్మల, రాధా, రుక్మిణి, తదితరులు పాల్గొన్నారు.



తండాలు, ఆవాసాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దే

నవతెలంగాణ-దేవరకొండ

తండాలను,ఆవాసాలను గ్రామపంచాయతీలుగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్‌నాయక్ అన్నారు.మంగళవారం మన ఊరు- మన ప్రభుత్వం- మన పథకాలు- కార్యక్రమంలో భాగంగా మండలంలోని పాతలావత్‌తండా (పి) గ్రామంలో రూ. 20 లక్షల సీసీరోడ్డు పనులకు, మరో రూ.20 లక్షలతో చేపడుతున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఎల్లారెడ్డిబావి గ్రామంలో రూ.25 లక్షల సీసీరోడ్డు పనులకు, రూ.16 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.రూ.3.25 కోట్లతో మహబూబ్‌నగర్ పీడబ్ల్యూడీ రోడ్డు నుండి కందుకూరు పీడబ్ల్యూ రోడ్డు వరకు వయా ఎల్లారెడ్డిబావి నుంచి శాంతిగూడెం మీదుగా చేపడుతున్న బీటీ రోడ్డుపనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం రూ.15 లక్షలతో నిర్మిస్తున్న మిషన్‌భగీరథ ట్యాంక్ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు బీటీ రోడ్ల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. ప్రతి గ్రామపంచాయతీ నుంచి మండలకేంద్రానికి వచ్చే రోడ్లను బీటీ రోడ్లు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.గ్రామాలు సర్వతోముఖ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు.అంతకుముందు రెండు గ్రామపంచాయతీలలో ప్రజలు ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లగాసు జాన్‌యాదవ్, జెడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మెన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ చింతపల్లి సుభాష్, రైతుబంధుమండల అధ్యక్షుడు సిరందాసు కృష్ణయ్య, స్థానిక సర్పంచులు రాజ్ కుమార్, శ్రీనయ్య,ఎంపీటీసీ పల్లెపర్వతాలు,వెంకటయ్య, బొడ్డుపల్లి కృష్ణ,ఎంపీడీఓ శర్మ, పంచాయతీరాజ్ ఏఈ శంకర్, ధర్మ,పల్లా శ్రీకాంత్‌రెడ్డి, రామస్వామి, భూపతిరెడ్డి, రాములు,శంకర్, నర్సింహ, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



పాఠశాలల యాజమాన్యాలు నిర్లక్ష్యం విడనాడాలి

సూర్యాపేట:పాఠశాలల యాజమాన్యాలు పసిపిల్లల జీవితాలతో చెలగాటమాడుతు న్నాయని, ఆయా యాజమాన్యాలు నిర్లక్ష్యం విడనాడాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ అన్నారు.జిల్లాకేంద్రంలోని అక్షర పాఠశాల బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్సు కిందపడి చనిపోయిన చిన్నారి నైనిక కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక పాఠశాల గేటు ముందు నిర్వహించిన ధర్నానుద్దేశించి ఆయన మాట్లాడారు.పాఠశాలల యాజమాన్యాలు పసిపిల్లల పట్ల నిర్లక్ష్యం విడనాడాలని పేర్కొన్నారు.ఫిట్‌నెస్ లేని బస్సులు, లైసెన్స్ లేని డ్రైవర్లతో బస్సులను నడుపుతూ పసిపిల్లల ప్రాణాలను బలితీసుకుంటున్నారని విమర్శించారు.అక్షర పాఠశాలకు చెందిన బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం మూలంగా పసిపాప ప్రాణం కోల్పోవడం బాధాకరమన్నారు.ఇలాంటి సంఘటనలు కూడా పునరావృతం అవుతున్నా అధికారులు చర్యలు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారని విమర్శించారు.చిన్నారి నైనిక కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ప్రాణాలను బలితీసుకున్న యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బానోద్ వినోద్‌కుమార్, అజయ్, గోపి, వేణు, నైనిక కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

ఓడీఎఫ్ పనులను పూర్తి చేయాలి



నవతెలంగాణ- భువనగిరిరూరల్

మున్సిపల్ కమిషనర్లతో ఓడీఎఫ్ పనులను యాదాద్రి భువనగిరి జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం స్వచ్ఛ సర్వేక్షణ్ పనులను సమీక్షించారు. ఓడీఎఫ్ పనులకు సంబంధించి అన్ని డాకుమెంట్లను అప్ లోడ్ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. 100 శాతం ఇంటింటి చెత్త సేకరించాలని, తడి చెత్త పొడి చెత్త నిర్వహణ చేపట్టాలని, ఇండ్లు, భవన నిర్మాణాల వ్యర్థాల నిర్వహణపై తగిన చర్యలు తీసుకోవాలని, ఇంటి వద్దే హెూమ్ కంపోస్టింగ్ నిర్వహించేందుకు ప్రజలను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రాపర్టీ టాక్స్ వసూళ్లలో లక్ష్యాన్ని సాధించాలని ఆదేశించారు.

పాఠశాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

భువనగిరి : మన ఊరు మనబడి కార్యక్రమంలో భాగంగా మౌళిక సదుపాయాలు పూర్తి చేసుకున్న భువనగిరి పట్టణం గాంధీ నగర్ లోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల నెంబర్ -2 రేపు ఫిబ్రవరి 1వ తేదీ బుధవారం ప్రారంభించేందుకు గాను జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారి మంగళవారం ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి ఉన్నారు.

'ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు క్షమాపణలు చెప్పాలి'

నవతెలంగాణ- చిట్యాలటౌన్

బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు కుమారి మాయావతి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పైన అనుచిత వ్యాఖ్యలు. చేసిన అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు తక్షణమే క్షమాపణలు చెప్పాలని బీఎస్పీ నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ప్రియదర్శిని మేడి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆర్ఎస్పీపై లేని పోని ఆరోపణలు చేస్తే రాబోయే రోజుల్లో రాజకీయ సమాధి తప్పదని హెచ్చరించారు

నేడు లక్ష్మీనారాయణ స్వామి కల్యాణం

నవతెలంగాణ -కట్టంగూరు

జనవరి 31బీ జిల్లాలోనే ప్రసిద్ధిగాంచిన మండల కేంద్రంలోని శ్రీ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి వార్షిక కళ్యాణ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరగనున్నాయి. కల్యాణోత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష్మీనారాయణ హెూమం, పూర్ణాహుతి, సువర్చల సహిత ఆంజనేయ స్వామికి అభిషేకం, ఆకు పూజ, వడమాల ధారణ, మూలవిరాట్లకు అభిషేకం, సావిగ్రహాల ఊరేగింపు, ఎదురుకోలు కార్యక్రమాలు నిర్వహించారు. నేడు జరగనున్న కల్యాణ మహోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ముఖ్యఅతిథిగా హాజరవనున్నట్లు ఆలయ కమిటీ చైర్మెన్ రెడ్డిపల్లి మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో మీలా వేణుమాధవ్, కోమటి నరసింహ, గుండు వెంకన్న, కోమటి భాస్కర్, కాపుగంటి గోపి, రెడ్డిపల్లి సైదులు, ఇల్లందుల రామూర్తి, రాపోలు వెంకటేశ్వర్లు, కడవేరు కృష్ణవేణి పాల్గొన్నారు.

ఎస్ఈ ప్లాంట్ ఎదుట మిషన్ భగీరథ కార్మికుల ధర్నా

నవతెలంగాణ -నల్గొండ రూరల్



మిషన్ భగీరదలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మిషన్ భగీరథ కాంట్రాక్ట్ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం నల్లగొండ పానగల్ ప్లాంట్ ఎస్ఈ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ధర్నాలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి యూనియన్ గౌరవ అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు చినపాకా లక్ష్మీనారాయణ, టీఆర్ఎస్‌కేవీ మిషన్ భగీరథ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు ఆర్.ఆచారి మాట్లాడుతూ మిషన్ భగీరథలో పనిచేస్తున్న కార్మికులు చాలీచాలని వేతనాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ప్రభుత్వం పెరుగుతున్న ధరలకనుగుణంగా వేతనాలు పెంచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20,000 వేల మంది మిషన్ భగీరథ స్కీంలో పనిచేస్తున్నారని, చాలీచాలని వేతనాలతో సతమతమవుతున్నారని, మరోవైపు కనీస వేతనాలకు నోచుకోక శ్రమదోపిడి గురవుతున్నారని విమర్శించారు. కొన్ని కంపెనీలు మూడు నెలలకోసారి వేతనాలు ఇస్తూ కార్మికులను ఇబ్బందుల గురి చేస్తున్నాయన్నారు. బోనస్ చెల్లించడం లేదని విమర్శించారు. కార్మికులందరికీ ఎనిమిది గంటల పని విధానం, వారాంతరపు సెలవులు అమలు చేయాలని కోరారు. ఈ నెల 6 ననిర్వహిస్తున్న చలో హైదరాబాద్ కార్యక్రమంలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, మిషన్ భగీరథ జిల్లా అధ్యక్షులు జింజీరాల శ్రీను,మిషన్ భగీరథ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు, తిరుగుడు కృష్ణ,కార్యదర్శి ఎండీ జాని, టీఆర్ఎస్‌కేవీ భగీరథ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తుల వెంకటేశ్, కార్యదర్శి నిమ్మన గోటి శ్రీను, ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వి లెనిన్, మరియు గట్టుపల్లీ సంజీవ రెడ్డి,కుడుతాల సైదులు, ఉయ్యాల మురళి,ఆకుల వెంకటేశ్,ఎన్ సైదులు,వి శంకర్,నెలపట్ల అశోక్ , కే సైదులు,చుక్క లింగస్వామీ,పాక శ్రీను,రామకృష్ణ,రఫీ, లక్ష్మి, యాదమ్మ, రేణుక ,హరితలి తదితరులు పాల్గొన్నారు.

పనులు చేస్తే చాలు.. పైసలకు కొదవలేదు

- ప్రతిపక్షాల ఆరోపణలను తిప్పి కొట్టాలి
- 36 కోట్లతో మునుగోడు నియోజకవర్గ అభివృద్ధికి శంకుస్థాపన

నవతెలంగాణ- మునుగోడు



గ్రామాలభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తే అభివృద్ధిని అడ్డుకున్నందుకు కుట్రలు చేస్తున్నారని గ్రామాలలో మంజూరైన పనులు చేస్తే చాలు పైసలకు కొదవ లేదని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు మంగళవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన సమసభ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం 36 కోట్ల నిధులతో మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి చేసుకునేందుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని సూచించారు మునుగోడు మండల కేంద్రంలో నల్గొండ రోడ్డుకు బ్రిడ్జి నుండి మునుగోడు సెంటర్ వరకు , మునుగోడు సెంటర్ నుండి చండూర్ రోడ్డులో వాగు వరకు రోడ్డుకు ఇరువైపులా మురికి కాలువ నిర్మాణమును త్వరితగతిన పూర్తి చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు . గ్రామాలలో మిషన్ భగీరథ నీటిలో గ్రామపంచాయతీ ద్వారా పంపిణీ చేసే నీరు కలుస్తామవడంతో గ్రామాల్లో ప్రజలు ఇబ్బంది గురవుతున్నారని ప్రజలు సభ దృష్టికి తీసుకురావడంతో స్పందించిన ఎమ్మెల్యే మిషన్ భగీరథ అధికారులు నివేదిక వివరిస్తుండగా ఎమ్మెల్యే అధికారులను నీటి కలుషితం ఎందుకు జరుగుతుందని ప్రశ్నించగా నీటి సరఫరా ట్యాంక్ వద్ద గేటు వల్ల నిర్మాణం చేపడితే కలుస్తాం కాకుండా ఉంటాయని అధికారులు వివరణ ఇవ్వడంతో తక్షణమే గేట్ల నిర్మాణం చేపట్టి కలుస్తాం కాకుండా చూడాలని ఆదేశించారు . మునుగోడు మండలంలోని కిస్టాపురం గ్రామంలో ఫార్మా కంపెనీ ఏర్పాటు చేస్తున్నారని కిష్టాపురం ఎంపిటిసి భీమనపల్లి సైదులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా ఫార్మా కంపెనీలకు గ్రామాలలో అనుమతులు ఇవ్వకపోతే గ్రామ ప్రజలను రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లి రద్దు చేయిస్తానని హామీ ఇచ్చారు . మండల కేంద్రంలో ప్రభుత్వ భూమి లో రెసిడెన్షియల్ పాఠశాల కోసం స్థల పరిశీలన చేసి సంవత్సరాలు గడుస్తున్న ఎందుకు నిర్మాణ పనులు చేపటకపోవడంతో భూమిక గురవుతుందని మునుగోడు ఎంపిటిసి బొడ్డు శ్రావణి నాగరాజ్ గౌడ్ సభ దృష్టికి తీసుకురాగా ఎమ్మెల్యే స్పందించి భూమి కబ్జా గురి కాకుండా చూడాలని తాసిల్దార్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలుగా మునుగోడు నియోజకవర్గ కుంటుపడిందని ఆగిన అభివృద్ధిని చేసుకునేందుకు గ్రామాలలో ప్రజాప్రతినిధులు పార్టీలకతీతంగా అభివృద్ధికి కృషి చేయాలని ప్రజాప్రతినిధులకు అధికారులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో జానయ్య , తాసిల్దార్ కృష్ణారెడ్డి , వైస్ ఎంపీపీ అనంత వీణ స్వామి గౌడ్ , వివిధ గ్రామాల , ఎంపీటీసీలు , సర్పంచులు , వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ గెలుపు ఖాయం

- పీసీసీ ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య

నవతెలంగాణ- కట్టంగూర్



రాష్ట్రంలో, దేశంలో ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి కొండేటి మల్లయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని వైవిఆర్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతమైందని ప్రజల నుంచి అపూర్వ స్పందన వచ్చిందని అన్నారు. దేశంలో బిజెపి పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలు అవుతున్నారని కాంగ్రెస్ పార్టీని గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో ముందస్తు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం దేశ ప్రజల ఆస్తిని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టేందుకు ప్రయత్నిస్తుందని, దానిని ప్రజలు తిప్పికొట్టే రోజు వస్తుందని, కాంగ్రెస్ పార్టీ హయాంలోని పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందాయన్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని, లక్ష కోట్లు దోచుకున్న కేసీఆర్ కి ఓటమి తప్పదని అన్నారు. ఈనెల 6 నుండి నియోజకవర్గంలో జోడోయాత్ర ప్రారంభమవుతుందని మండలంలోని కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 300 మందికి పైగా కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమిటీ, యూత్ కాంగ్రెస్ కమిటీని ఎన్నుకొని వారి పేర్లు అధిష్టానానికి పంపించినట్లు తెలిపారు. సమావేశంలో మాజీ జెడ్పిటిసి సుంకరబోయిన నరసింహ, నాయకులు బెల్లి సుధాకర్, మల్లెబోయిన యాదగిరి, బొడ్డుపల్లి సైదులు, ఏనుగు సైదులు, కాపుగంటి గోపి, ముక్కామల శేఖర్, బొజ్జ శ్రీను, మేడి విజయ్, గట్టిగార్ల సత్తయ్య, నంద్యాల అనంతరెడ్డి, కక్కిరేణి సైదులు, నర్సింగ్ సంతోష్, అంతటి రామకృష్ణ పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో. అగ్ని గుండాల మహోత్సవం

- జనసందోహంగా క్షేత్రపరిసరాలు

నవతెలంగాణ -నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టు లో గల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల లో భాగంగా మంగళవారం తెల్లవారుజామున అగ్ని గుండాల మహోత్సవం భక్తి శ్రద్ధలతో సాగింది ఓం నమః శివాయ, శంభో శంకర,అంటూ కణకణ మండే నిప్పుల గుండం నుంచి భక్తులు భక్తి శ్రద్ధలతో నడిచారు. చెర్వుగట్టు పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థాన కల్యాణ మండపం ఎదుట . శివ సత్తుల నాట్యవిన్యాసాలు, ఆట పాటలు గట్టు క్షేత్రంలోని భక్తులను ఆకట్టుకున్నాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని అగ్ని గుండాల నుంచి నడిచేందుకు పోటీపడ్డారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా అగ్ని గుండాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు బారీకేడ్లు ఏర్పాటు చేసి భద్రత కట్టుదిట్టం చేశారు. భక్తులు నిప్పుల్లో నడిచారు. పంటలు బాగా పండాలని, కాలం సమృద్ధిగా కావాలని రైతులుతీసుకొచ్చిన ఆముదాలు, పత్తి, కందులు, మినుములు, తదితర ధాన్యాలు అగ్ని గుండంలో వేసి వేడుకున్నారు. పర్వత వాహనంపై ఆసీనులైన పార్వతిరామలింగేశ్వరులను మంగళవాయిద్యాల నడుమ అగ్ని గుండాల వద్దకు తీసుచ్చిన ఆలయ ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వర శర్మ ప్రత్యేక హారతినివేదించారు. అగ్ని దేవుడికి అవాహనం చేసి నిప్పుల గుండం వెలిగించారు. అనంతరం నిప్పులపై నుంచి ప్రధాన అర్చకుడితో పాటు భక్తులు నడిచారు.భక్తులకుఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎస్ నవీన్ సిబ్బంది చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఈ ఆర్డీవో జయచంద్రారెడ్డి,డీఎస్పీ నర్సింహారెడ్డి, జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమీషనర్ మహేంద్రకుమార్,. సర్పంచ్ మల్లా బాలకృష్ణ, ఎంపీటీసీ రాజిరెడ్డి అర్చకులు సురేశ్, సతీశ్, నాగరాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు., దేవాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనసందోహంగా క్షేత్రపరిసరాలు

క్షేత్రపరిసరాలు జనసందోహంగా మారాయి. పుణ్యస్నానాలాచరించి భక్తులు నిప్పుకణికల్లో నడిచిభక్తిభావాన్ని చాటుకున్నారు. అగ్నిగుండాల్లో నడిచేందుకు శివసత్తులు పోటీపడ్డారు. అంతకుముందే ఆలయ ప్రధాన అర్చకులు పోతులపాటి రామలింగేశ్వరశర్మ ఆది దపతులను పర్వతవాహనంపై భక్తుల జయజయ ధ్యానాల నడుమ దేవస్థానం వీధుల్లో ఊరేగిస్తూ అగ్నిగుండాల వద్దకు తీసుకొచ్చి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉత్సవ మూర్తులను కల్యాణ మండపంలోఆసీనులు చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మీ అందరి ఆశీస్సులతో మళ్లీ ఎమ్మెల్యేనవుతా



- నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ- కేతపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ఆశీస్సులతో నకిరేకల్ నియోజకవర్గంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని, అందరి ఆశీస్సులు అందిస్తే మళ్లి ఎమ్మెల్యే అయి అనుకున్న పనులన్నీ పూర్తి చేస్తానని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మంగళవారం కేతపల్లి మండలం గుడివాడ గ్రామంలో 15 లక్షల రూపాయలతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ. . కెసిఆర్ పాలనలోనే రాష్ట్రంలోని పల్లెలు అభివృద్ధి చెందాయన్నారు. నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు మౌలిక వసతులకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి గుడివాడ గ్రామ సర్పంచ్ కట్టా శ్రవణ్ కుమార్ వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

మన ఊరు మనబడి పాఠశాలలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నవతెలంగాణ -మునుగోడు



రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల బలోపేతం కోసం మన ఊరి మనబడి కార్యక్రమంలో అభివృద్ధి చేసినమునుగోడు మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల తోపాటు లక్ష్మీదేవి గూడెంలోని ప్రాథమిక పాఠశాల ను మంగళ వారం అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ఊరు మనబడి కార్యక్రమంలో మంజూరైన పాఠశాలను త్వరితగతిన పూర్తి చేయాలని మండల విద్యాశాఖ అధికారులకు సూచించారు . పాఠశాలలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు ఎప్పటికప్పుడు మండల విద్యార్థి అధికారులు పర్యవేక్షణ చేసి పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులకు తాసిల్దార్ కృష్ణారెడ్డి ,ఎంపీఓ సుమలత, మండల విద్యాధికారి కే నరసింహ, గ్రామ కార్యదర్శి ఎస్ మురళీమోహన్ తదితరులు పాల్గొన్నారు.

జంతు హింస నివారణా చట్టం నిబంధనలు పాటించాలి

నవతెలంగాణ -నల్గొండడెస్క్



జంతు సంక్షేమం కోసం ప్రభుత్వం జంతు హింస నివారణ చట్టం తీసుకొచ్చిందని, ఆ చట్టాన్ని ప్రతి పౌరుడు తప్పక పాటించాలని, లేనిచో శిక్షార్హులని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో తన ఛాంబర్‌లో జంతు హింసా నివారణా సంఘం సమావేశం నిర్వహించి వివిధ అంశాలను సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవుల అవసరాలకనుగుణంగా అడవులు నరకడం, కొండలు, నదులు, సరస్సులు ఆక్రమించుకోవడం వల్ల కాలక్రమేణా జంతుజాలం అంతరించిపోవడానికి కారణభూతులవుతున్నారని గుర్తించిన కేంద్ర ప్రభుత్వం వీటి రక్షణకు చట్టాలు చేస్తూ జంతు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసిందన్నారు. ఈ చట్ట ప్రకారం జంతువులను, పక్షులను, నీటిలో జీవించే జలచరాలను హింసించిన హాని కలిగించిన చట్ట ప్రకారం జంతు సంక్షేమ బోర్డు శిక్షిస్తుందన్నారు. నల్గొండ, మిర్యాలగూడ పట్టణంలలో స్లాటర్ హౌజ్ ల ఏర్పాటు కు స్థానిక సంస్థల అధికారుల సమన్వయం తో ప్రతిపాదనలు సమర్పించాలని పశు సంవర్ధక శాఖ అధికారి ని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అదే విధంగా అకారణంగా వదలి వేసిన,జబ్బు పట్టిన జంతువుల సంక్షేమ కోసం పునరావాస కేంద్రంకు కూడా ప్రతి పాదనలు పంపాలని జిల్లా కలెక్టర్ సూచించారు. పశు సంవర్ధక శాఖ జంతు సంక్షేమం పై ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. తొలుత జంతు సంక్షేమ చట్టం పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పశు సంవర్ధక శాఖ అధికారి డా యాదగిరి వివరించారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, డిపిఓ విష్ణు వర్ధన్,రవాణా శాఖ అధికారి సురేష్ రెడ్డి,మార్కెటింగ్ అధికారి శ్రీకాంత్,డిపిఆర్ ఓ శ్రీనివాస్,మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధియే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యం

నవతెలంగాణ -చండూర్



ప్రభుత్వ పాఠశాల అభివృద్ధియే కస్తూరి ఫౌండేషన్ లక్ష్యమని ఫౌండేషన్ చైర్మెన్ కస్తూరి శ్రీ చరణ్ అన్నారు. మంగళవారం మండలంలోని ఇడికూడ గ్రామంలో కస్తూరి ఫౌండేషన్ సహకారంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆధునీకరించి భవనానికి రంగులు వేయడం,బోర్ మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది. నేడు కస్తూరి శ్రీ చరణ్ చేతుల మీదగా ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది,గ్రామ ప్రజలు కలిసి కృతజ్ఞలతో పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారిని ఘనంగా సన్మానించారు .ఈ సందర్భంగా కస్తూరి శ్రీ చరణ్ మాట్లాడుతూ 2017లో కస్తూరి ఫౌండేషన్ ప్రారంభించినపుడు విద్యారంగాన్ని సేవా రంగంగా ఎంచుకొని 6 సంవత్సరాల నుండి అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీ గురువా రావు ,సర్పంచ్ శ్రీ నల్లా లింగయ్య ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ పిల్లి యాదగిరి ,విద్యా కమిటీ చైర్మన్ శ్రీ నర్సిన్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు శ్రీ లక్ష్మీనారాయణ ,గ్రామ యువజన నాయకులు శ్రీ పంతంగి గిరి గౌడ్ ,ఉడతలపల్లి గ్రామ సర్పంచ్ ఓంకారం , కస్తూరి ఫౌండేషన్ సభ్యులు నరేందర్ రెడ్డి ,మహేష్ ,శ్రీ నవీన్ రెడ్డి , రామకృష్ణ , జహంగీర్ ,నవీన్ , తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే దేశ సమగ్రాభివృద్ధి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ -కేతపల్లి



ముఖ్యమంత్రి కైసిఆర్ తోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. మండలంలోని చీకటి గూడెం, ఇప్పల గూడెం గ్రామాలలో మంగళవారం నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించి, 30 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాన చేసి, వాటర్ ప్లాంట్ లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. .. రైతు సంక్షేమం కోసం ఆలోచించే ఒకే ఒక్క నాయకుడు కెసిఆర్ మాత్రమేనని పేర్కొన్నారు. తెలంగాణ కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని అదే సంకల్పంతో దేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు బీఆర్ఎస్ పార్టీని స్థాపించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి బొప్పని స్వర్ణలత టి ఆర్ యస్ మండల పార్టీ అధ్యక్షుడు మారం వెంకట్ రెడ్డి నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి , రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు బంటు మహేందర్ మాజీ జెడ్పిటిసి సభ్యుడు కోట మల్లికార్జునరావు కేతేపల్లి ఎం పి టి సి2 సభ్యులు దాచేపల్లి నర్మద, వివిధ గ్రామాల సర్పంచులు ఎంపిటిసి సభ్యులు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలి

నవతెలంగాణ- మునుగోడు..



ప్రపంచ శాంతికి ప్రతి ఒక్కరు పాటుపడాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈనెల 11న హైదరాబాద్ లోజరిగే అఖిల భారత శాంతి సంఘీభావ సంఘం(ఐప్సో)తెలంగాణ రాష్ట్ర మూడో మహాసభల కరపత్రాన్ని మంగళవారం మునుగోడు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆయన మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం పనిచేస్తున్న ఏఐపిఎస్ఓ సంఘం రాష్ట్ర మహాసభ లు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఆ సంఘం జిల్లా అధ్యక్ష వర్గం గుర్రం వెంకట్ రెడ్డి.మాట్లాడుతూ భారతదేశంలో మత సామారస్య%శ%ను పెంపొందించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. పాలకులు మానవ హక్కులపై భావ ప్రకటన స్వేచ్ఛ మీద జాతీయంగా అంతర్జాతీయంగా దాడులకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా ప్రజలను చైతన్య పరుస్తూ అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు .ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 11వ తేదీన హైదరాబాద్ నగరంలోని వనస్థలిపురంలోని ఎం.గ్రాండ్ హెూటల్ లో రాష్ట్ర 3వ మహాసభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజా రామచంద్రం బీసీ హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షులు కైలాస్,బిఆర్ఎస్ చండూరు మండల అధ్యక్షులు కాస్తాల వెంకన్న,మునుగోడు మండల అధ్యక్షులు బండ పురుషోత్తం రెడ్డి ప్రజా ప్రతినిధులు రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండలపరిధిలోని మిర్యాల గ్రామానికి చెందిన వరికుప్పల శాలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. మంగళవారం కుటుంబాన్ని పరామర్శించి తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం సర్పంచ్, పీఏసీఎస్ చైర్మెన్ కనకటి సునీత వెంకన్న రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్, ఆలయ చైర్మెన్ పల్ల వెంకన్న, ఉపసర్పంచ్ మన్యం రమేష్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు పెద్దింటి మధు, పాములనగేష్, మన్యం శంకర్, లింగయ్య,దాసరి సైదులు, సైదులు, సంతు సైదులు పాల్గొన్నారు.





అనుదినం జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

సూర్యాపేట

3

బుధవారం 01 ఫిబ్రవరి 2023

తెలంగాణలో 15 మంది ఐఏఎస్‌ల బదిలీ

- నూతన కలెక్టర్‌గా ఎస్ వెంకట్రావు

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణలో భారీగా ఐఏఎస్‌ల బదిలీలు అయ్యాయి.మంగళవారం తెలంగాణలో 15 మంది ఐఏఎస్‌ను బదిలీలను చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈ నేపథ్యంలో కలెక్టర్‌గా ఎస్.వెంకట్రావు నియమితుల య్యారు.ప్రస్తుతం కలెక్టర్‌గా పనిచేస్తున్న హేమంత్ కేశవ్‌పాటిల్ స్థానంలో ఎస్.వెంకట్రావు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించనున్నారు.



మృతుని కుటుంబానికి పరామర్శ



నవతెలంగాణ-మఠంపల్లి

మఠంపల్లి మండలకేంద్రంలో గ్రేగోల్డ్ సిమెంట్ ఫ్యాక్టరీలో ప్రమాదంలో చనిపోయిన మునగపాటి సైదులు మృతదేహన్ని మంగళవారం సీఐటీయూ నాయకులు సందర్శించి నివాళు లర్పించారు.కుటుంబసభ్యులను పరామర్శించారు.నివాళు లర్పించిన వారిలో సీఐటీయూ జిల్లా ప్రధానకార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, అధ్యక్షుడు ఎం.రాంబాబు,ఉపాధ్యక్షుడు శీలం శ్రీను, రన్‌మియా, ప్రజాసంఘాల నాయకులు పాండునాయక్,బాలునాయక్, పొడిశెట్టి రాము పాల్గొన్నారు.

పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతులు పశువులలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి నాగేంద్రబాబు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని యర్రవరం,అల్వాలపురం, చిమిర్యాల గ్రామాల్లో పశువులకు పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో బ్రూసెల్లోసిస్ నివారణా టీకాలేసి మాట్లాడారు.4 నుంచి 8 నెలల వయస్సు గల ఆడదూడలకు ఉచితంగా టీకాలు పంపిణీ చేస్తామన్నారు.బ్రూసెల్లోసిస్ వ్యాధి వల్ల ఆడపశువుల్లో గర్భస్రావం ఏర్పడి సంతానోత్పత్తి కలగదన్నారు.కావున రైతులు తమ పశువులకు ఈ టీకాను తప్పనిసరిగా వేయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది వెంకటేశ్వర్‌రావు, అరుణ, సాయికృష్ణ, ఖాన్, శ్రీను, లక్ష్మమ్మ, గోపాలమిత్రలు నాంచారయ్య, శ్రీను, ప్రసాద్, వాలంటీర్ నాగుల్ మీరా, రైతులు వీరయ్య హరిబాబు పాల్గొన్నారు.

మన ఊరు -మనబడి ఏర్పాట్ల పరిశీలన



నవతెలంగాణ-చివ్వెంల

మన ఊరు-మనబడి ప్రారంభోత్సవ ఏర్పాటు పనులను మంగళవారం అదనపు కలెక్టర్ మోహన్‌రావు పరిశీలించి మాట్లాడారు.విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటున్నందున ఏర్పాట్లలో అవకతవకలు జరగకూడదని సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈఓ అశోక్, ఆర్డీఓ రాజేంద్రకుమార్, తహసీల్దార్ రంగారావు, ఎంఈఓ గోపాలరావు, సర్పంచ్ జూలకంటి సుధాకర్‌రెడ్డి, పీఆర్‌ఏఈ లింగానాయక్, ఆర్ఐ రామారావు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వినియోగదారులపై అదనపు చార్జీలు మోపడం తగదు

నవతెలంగాణ-మద్దిరాల

ఏసీడీ పేరుతో విద్యుత్ వినియోగదారులపై రాష్ట్ర ప్రభుత్వం అదనపుచార్జీలు మోపడం తగదని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు ఈర్లాల వెంకన్న అన్నారు.మంగళవారం రెడ్డిగూడెం విద్యుత్‌కేంద్రంలో ఇన్‌చార్జి ఆపరేటర్‌కు సీపీఐ(ఎంఎల్)ప్రజాపంథా డివిజన్ నాయకులు గొడ్డలి నర్సన్నతో కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు 27 లక్షల విద్యుత్ మోటర్లకు 24 గంటల ఉచిత విద్యుత్ అని ప్రచారం తప్ప ఆచరణలో అట్టడుగున నిలిచిందని దుయ్యబట్టారు.గతంలో500 యూనిట్‌లకు పైబడిన వారికి ఏసీడీ మోపిందని, ప్రస్తుతం 300యూనిట్స్ లోపు వారికి కూడా భారం మోపడం తగదన్నారు.రైతు రాజ్యస్థాపన కోసం బీఆర్ఎస్ పేరుతో దేశంలో అడుగుపెట్టిన కేసీఆర్ రాష్ట్రంలో విద్యుత్ పూర్తి ఉచిత హామీని నిలబెట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో బొంకూరి కృష్ణ, బూర్గుల సోమయ్య, బూర్గుల పాపయ్య శంకర్, బొంకూరి సునీత, బర్పటి సంధ్య తదితరులు పాల్గొన్నారు

అక్షర స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో చిన్నారి మృతి

నవతెలంగాణ-చివ్వెంల



సూర్యాపేట మున్సిపాలిటీ స్థానిక రెండో వార్డు కోమటికుంట గ్రామానికి చెందిన మేడారపు శేఖర్,నాగరాణి దంపతుల కూతురు నైనిక(3) స్కూల్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంతో బస్ కిందపడి మృతి చెందిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది.అక్షర స్కూల్ డ్రైవర్ నిర్లక్ష్యంతో డ్రైవింగ్ చేయడం వల్ల మృతి చెందినట్లు స్థానికులు తెలియజేశారు. అక్షర స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసు కోవాలని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు.పోస్టుమార్టం నిమిత్తం సూర్యాపేట ఏరియా హాస్పిటల్‌కు తరలించారు.తల్లి నాగమణి ఫిర్యాదు మేరకు ఎస్సై విష్ణుమూర్తి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పెద్దగట్టు హుండీ లెక్కింపు

నవతెలంగాణ-చివ్వెంల

తెలంగాణ రాష్ట్రంలో రెండో అతిపెద్ద జాతరైన పెద్దగట్టు లింగమంతుల స్వామి దేవస్థానం హుండీలను మంగళవారం లెక్కించారు.105 రోజులకు గాను 1,77,967 రూపాయలు వచ్చారని ఈవో కుశలయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ నల్గొండ పరిశీల కురాలు వెంకటలక్ష్మీ, చైర్మెన్ కోడి సైదులుయాదవ్, డైరెక్టర్ జటంగి వెంకటేశ్వర్లు, కాసాశ్రీనివాస్, చింతకాయల జానయ్య, మెంతబోయిన వెంకన్న, మొండికత్తి దుర్గమ్మ, అటెండర్ శ్రీశైలం, నాగేశ్వరరావు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నూతనకల్



కాంగ్రెస్ రాష్ట్ర సీనియర్ నాయకులు జెన్నారెడ్డి వివేక్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా . మంగళవారం మండల పరిధిలోని పెదనెమిల సర్పంచ్ మరాటి రామస్వామి కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సంద ర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.వివేక్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో సర్పంచ్ మరాఠి రామస్వామి,ఉపసర్పంచ్ మధు,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు మస్కపురం వెంకన్న,నాయకులు,వార్డు సభ్యులు, సోమిరెడ్డి, మల్లారెడ్డి, గుర్రంవెంకన్న, ,రాంబాబు,యాకమ్మ, స్వప్న, రామతార, గడ్డమీది వెంకటేశం, కాసోజుమధు, కాసోజు ఉపేందర్, పసులయాదగిరి, వినయ్, కృష్ణ, కమలాకర్,తదితరులు పాల్గొన్నారు.

దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన ఉపాధ్యాయ విభాగంలో .. ద్వితీయ స్థానంలో నిలిచిన షేక్ జాఫర్

నవతెలంగాణ-సూర్యాపేట



విశ్వేశ్వరయ్య విజ్ఞాన సంస్థ,కర్నాటక, సాధారణ విద్యా మంత్రిత్వ శాఖ కేరళలచే సంయుక్తంగా జనవరి 27 నుండి 31 వరకు ఐదు రోజులుగా కేరళ రాష్ట్రంలో జరుగుతున్న 34 వ దక్షిణ భారత వైజ్ఞానిక ప్రదర్శన 2023 ముగింపు వేడుకలు మంగళవారం కేరళలో ఘనంగా జరిగాయి.ఈ ప్రదర్శనలో ఉపాధ్యాయ విభాగంలో రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి జీవన్‌బాబు, కేరళ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ, విద్యాశాఖ చైర్మెన్ పీకే.డేవిస్, కేరళలోని త్రిశూర్ జిల్లా ప్రముఖ నాయకుల చేత ద్వితీయ బహుమతి అందుకున్నట్టు మునగాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు షేక్ జాఫర్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో పలువురు జాఫర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

చెరువు శిఖం భూములు కబ్జాకు తెర

- నిరసనగా గ్రామస్తులు కబ్జాకు యత్నం
- గ్రామపంచాయతీ కార్యాలయానికి తాళం
- ఐలాపురంలో ఉద్రిక్త పరిస్థితులు



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం చెరువు శిఖం భూములను కొందరు కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. దీంతో కబ్జాకు నిరసిస్తూ తాము కూడా నిరుపేదలమేనని తాము కూడా కబ్జా చేస్తామంటూ చెరువు శిఖం భూములను కబ్జా చేసేందుకు యత్నించారు.ఈ నేపథ్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం వేసి నిరసన తెలిపారు.దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.మిర్యాలగూడ మండలంలోని ఐలాపురం గ్రామంలో సర్వేనెంబర్ 85లో చెరువు ఉన్నది.దానికి ఆనుకొని గ్రామ సరిహద్దులో ఉన్న భూమి సర్వే నెంబర్ 15లో ఉన్నదని, ఆ భూమి తమ వారసత్వంగా వచ్చిందని గ్రామానికి చెందిన కొందరు భూమిని చదును చేశారు.చెరువు చివరిలో ఉన్న చెట్లను తొలగించి అందులో మట్టితో చదును చేశారు.సుమారు ఎకరానికి పైగా కబ్జా చేసి వారం రోజుల నుండి చదును చేస్తుండడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.మంగళవారం గ్రామ పంచాయతీ గేటుకు తాళం వేసి నిరసన తెలిపారు.చెరువుశిఖం భూములోనే గ్రామపంచాయతీ భవనం, వాటర్‌ట్యాంక్ నిర్మాణం చేశారని కబ్జా చేసిన భూమి కూడా చెరువు శిఖందేనని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.ఈ విషయంపై రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోకపోవడంతో తాము కూడా నిరుపేదల మేనని ఉండడానికి ఇండ్లు లేదని, శిఖం శివారులో ఉన్న భూమిని కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.మట్టి పోసి చదును చేస్తున్నారు.

కలెక్టర్‌కు ఫిర్యాదు: గ్రామంలో చెరువు శిఖం భూముల కబ్జాపై గ్రామస్తులు కలెక్టర్‌కు వినయ్‌కృష్ణారెడ్డికి ఫిర్యాదు చేశారు.భూమి చదును చేస్తున్న దృశ్యాలు, గ్రామ పంచాయతీ కార్యాలయానికి తాళం, గ్రామస్తుల ఆందోళన వీడియో తీసి సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు.కొందరు గ్రామస్తులు కలెక్టర్‌కు నేరుగా ఫోన్ చేసి కబ్జా చేస్తున్న విషయాన్ని ఫిర్యాదు చేశారు.దీంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.గ్రామస్తులు వర్గాలుగా విడిపోయి కబ్జాలపై ఆందోళన చేస్తున్నారు.కానీ రెవెన్యూ అధికారులు మాత్రం ఇప్పటివరకు స్పందించలేదు.

పేదల ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.5 లక్షలు ఇవ్వాలి

- 3న మున్సిపల్ కార్యాలయాల ముందు ధర్నా
- 9 న చలో హైదరాబాద్
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లునాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



సొంత స్థలం కలిగిన పేదలందరికీ ఇంటి నిర్మాణానికి ప్రభుత్వ రూ.5 లక్షలివ్వాలని ఫిబ్రవరి మూడో తేదీన మున్సిపల్ కార్యాలయాల ముందు జరుగు ధర్నాలను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జునరెడ్డి పిలుపునిచ్చారు.మంగళవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి కోట గోపి అధ్యక్షతన ప్రజా సంఘాల జిల్లా అధ్యక్ష కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడారు.జిల్లాలో అనేకమంది పేదలు ఇండ్లు, స్థలాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు.ప్రభుత్వం పేదల సొంతింటి కల నెరవేర్చడం లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పేదలందరికీ డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తామని చెప్పి ఇవ్వడంలో విఫలమైందన్నారు.జిల్లాలోని అనేక గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం జరిగిన పంపిణీ చేయకపోవడం దుర్మార్గమన్నారు.సొంత స్థలం కలిగిన ప్రజలకు ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.జిల్లావ్యాప్తంగా అర్హులైన పేదలందరికీ ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని,డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో ఈనెల మూడో తేదీన జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ కార్యాలయాల ముందు ధర్నాలు,తొమ్మిదో తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు బుర్రి శ్రీరాములు, గిరిజనసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రవినాయక్,పట్నం జిల్లా కన్వీనర్ జే.నర్సింహారావు, ఐద్వా జిల్లా కార్యదర్శి మేకనబోయిన సైదమ్మ,గీతకార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎలుగూరి గోవింద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వేల్పుల వెంకన్న, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధనియాకుల శ్రీకాంత్‌వర, జీఎంపీఎస్ జిల్లా కార్యదర్శి వీరబోయిన రవి,సీఐటీయూ జిల్లా నాయకులు మేకనబోయిన శేఖర్,ఎం. ముత్యాలు,సీఐటీయూ జిల్లా అధ్యక్షులు రాంబాబు,జీఎంపీఎస్ జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు మర్రి నాగేశ్వరరావు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాసాని కిషోర్, ఆవాజ్ జిల్లా కార్యదర్శి జహంగీర్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వినోద్, గిరిజనసంఘం జిల్లా అధ్యక్షులు బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.



బహుజనుల రాజ్యాధికారమే ధ్యేయం

- డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్‌మహారాజ్

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణలో బహుజనులైన బీసీ,ఎస్సీ,ఎస్టీ ప్రజలకు రాజ్యాధికారమే ధ్యేయమని డీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు డా.విశారదన్ మహారాజ్ అన్నారు.మంగళవారం మండలపరిధిలోని తాళ్లసింగారం, ఎడవెల్లి, నూతన్ కల్, రామలింగాపూర్ గ్రామాలకు చేరుకొని, పదివేల కిలోమీటర్ల స్వరాజ్య పాదయాత్ర చేరుకున్న సందర్భంగా డిఎస్పి జెండాలు, శిలా పలకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ అణగారిన అట్టడుగు వర్గాలకు రాజ్యాధికారం అందించడానికి స్వరాజ్య పాదయాత్ర చేపట్టినట్లుగా వివరించారు. ఇప్పుడున్నది మన రాజ్యం కాదని ఇది భూస్వాములు, ధనవంతులు ఇంకా చెప్పాలంటే అగ్రకుల రెడ్డి వెలమ దొరల రాజ్యమని ఆరోపించారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బలి అయితే బీసీ, ఎస్సీ, ఎస్టీలు అయితే 10శాతం లేని రెడ్డి వెలమ కులాలు తెలంగాణను పరిపాలించడం ఏమిటని 90 శాతం ఉన్న బీసీ ఎస్సీ ఎస్టీలు కదా ఈ రాష్ట్రాన్ని పాలించడానికి నిజమైన అర్హులన్నారు. అందుకే వేలాది గ్రామాల్లో వందలాది మండలాల్లో పేద వర్గాలకు భారత రాజ్యాంగ హక్కులు, రాజకీయ విద్యను నేర్పి ఓటు చైతన్యాన్ని స్వరాజ్య భావ జాల వ్యాప్తి చేస్తున్నట్లుగా పేర్కొన్నారు. ,,,,, ఈ కార్యక్రమంలో డిఎస్పి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మణ్, జిల్లా అధ్యక్షుడు కిరణ్ కుమార్, జిల్లా నాయకులు శ్రీనివాస్, బాలు, రాము, భాస్కర్, జమదగ్ని, సురేష్, ప్రవీణ్, మధు తదితరులు పాల్గొన్నారు.



9 కిలోల గంజాయి పట్టివేత

- పోలీసుల అదుపులో నిందితుడు
- కారు స్వాధీనం
- డీఎస్పీ నాగభూషణం

నవతెలంగాణ-సూర్యాపేట

పట్టణంలో 9 కేజీల గంజాయిని, ఒక్కర్ని అరెస్టు చేసి, కారును స్వాధీనం చేసుకున్నట్టు డీఎస్పీ నాగభూషణం తెలిపారు.మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన వివరాలు వెల్లడించారు. ఖమ్మం క్రాస్‌రోడ్‌లో పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో ఒక కారు ఆపి చెక్ చేసేందుకు వెళ్లగా కారు డ్రైవర్ పాత నేరస్తుడు కావడంతో కారులో తనిఖీలు నిర్వహించగా 9 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పట్టణంలోని ఎన్టీఆర్ కాలనీలో నివాసముంటున్న జాదవి ఉపేందర్ పెయింటర్ వృత్తి చేసుకుంటూ గతంలోనూ గంజాయి కేసుల్లో జైలుశిక్ష అనుభవించి వచ్చి మరల గంజాయి కేసుల్లో పట్టుపడ్డాడు.గంజాయిని విశాఖపట్నం తదితర ప్రాంతాల నుండి తీసుకొచ్చి మిర్యాలగూడ, నార్కట్‌పల్లి, నకిరేకల్‌లో గంజాయి తాగే వారికి ఎక్కువధరకు అమ్మి సులభంగా డబ్బులు సంపాదిస్తూ, ఆ డబ్బుతో ఒక సెకండ్‌హ్యాండ్ కారు కూడా కొన్నాడు.అదేవిధంగా సీలేరు నుండి తొమ్మిది కేజీల గంజాయిని కొనుగోలు చేసి అతని కారులో తీసుకొని వస్తూ పట్టుబడ్డాడు. పట్టణ సీఐ రాజశేఖర్, సీఐ గౌరీ నాయుడు, ఎస్సై మహేందర్ నాథ్, పట్టణ ఎస్సై లు శ్రీనివాస్, యస్.కే యాకూబ్, హెడ్ కానిస్టేబుల్ కృష్ణ, కర్ణాకర్, వెంకన్న శ్రీనివాస్, గురు స్వామి, కానిస్టేబుల్ సైదులు, ఆనంద్, మధులను సూర్యపేట డీఎస్పీ నాగభూషణం అభినందించారు.



సోమప్ప దేవాలయాలను సందర్శించిన ఎస్సై

నవతెలంగాణ నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలం బూరుగులతండాలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం సోమేశ్వర (సోమప్ప) దేవాలయాన్ని మంగళవారం ఎస్సై నవీన్‌కుమార్ సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.మహాశివరాత్రి జాతరసందర్భంగా ఆలయ పరిసరాల్లో పార్కింగ్‌ట్రాఫిక్, బందోబస్తు తదితర అంశాలను పరిశీలించారు. ఈకార్య క్రమంలో బూర్గులతండా సర్పంచి మాలోతు రోజానాగునాయక్,బీఆర్ఎస్ మండలఉపాధ్యక్షుడు వస్కులసుదర్శన్, పంచాయతీ కార్యదర్శి సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి 30 శాతం కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు

నవతెలంగాణ-దామరచర్ల



రాష్ట్రంలో జరుగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి తాళ్ళ నాగరాజు డిమాండ్ చేశారు.దామరచర్లలో జరుగుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా విద్యా వైజ్ఞానిక శిక్షణా తరగతులకు రెండో రోజైన మంగళవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.విద్యార్థి అమరవీరుల త్యాగాలు వృథా కాకుండా ఉండాలంటే విద్యారంగానికి అధిక నిధులు కేటాయించి, ప్రభుత్వ విద్యాసంస్థలనూ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో బకాయిలో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్‌కు రూ .3300కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వివిధ కోర్సులు అయిపోయి పై చదువులకు వెళ్లాలంటే ఆయా కళాశాలల యాజమాన్యాలు తమకు ఫీజు రీయింబర్స్‌మెంట్ రాలేదన్నారు.ఫీజు కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని చెప్పారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజు కట్టడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా వుండాలంటే విద్యా రంగానికి 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న మన ఊరు -మనబడి ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి కావాలంటే, బంగారు తెలంగాణ రాష్ట్రంలో బంగారు భవిష్యత్తు కలిగిన విద్యార్థులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించి విద్యారంగాన్ని బలోపేతం చేయాలని కోరారు.పేద మధ్యతరగతి ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనార్టీ గురుకుల పాఠశాలలు, కళాశాలలు, ఆదర్శ పాఠశాలలో కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు కనీస మౌలిక సదుపాయాలు కరువయ్యాయన్నారు.కొత్తగా ఏర్పడిన అన్ని రకాల గురుకుల పాఠశాలలకు వెంటనే సొంత భవనాలు నిర్మించాలని కోరారు. ఇవాళ రాష్ట్రంలో నూతన కలెక్టర్ ఆఫీసులు,పోలీస్ కార్యాలయాలతో పాటు పేద,మధ్యతరగతి విద్యార్థుల చదువులపై దృష్టి పెట్టాలంటే బడ్జెట్ అధికంగా కేటాయించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై వుందన్నారు.రాష్ట్రంలో నిత్యం సంక్షేమరంగంలో ముందున్నామని చెప్పుకునే సీఎంకు సంక్షేమ వసతిగృహాల విద్యార్థుల సమస్యలు పట్టించు కోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు అర్థాకలితో అలమటిస్తున్నా ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం ప్రాణాలర్పించిన విద్యార్థులకు ఈ రాష్ట్రంలో విద్యార్థులకు సరైన న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.అందుకే జరుగబోయే అసెంబ్లీ సమావేశాల్లో విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 5వరకు అనేక నిరసన కార్యక్రమాలకు పిలుపునిచ్చామన్నారు.అయినా బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అన్యాయం జరిగితే ప్రభుత్వం పై బలమైన విద్యార్థి ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్‌నాయక్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకురాలు నాగమణి, మాజీ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు శ్రీను, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్,ఖమ్మంపాటి శంకర్, జిల్లా సహాయ కార్యదర్శి కొర్రా సైదా, కొర్రా రమేష్, రేణుక, బుడిగ వెంకటేష్, రమేష్, లక్ష్మణ్, జగన్, వీరన్న, ఉపేందర్, సూర్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



గ్రామంలోని ప్రతిఒక్కరూ విధిగా కంటి పరీక్షలు చేయించుకోవాలని సర్పంచ్ గడ్డం శ్రీరాములు అన్నారు.మంగళవారం మండలపరిధిలోని చిన్నఅడిశర్లపల్లి గ్రామంలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.శిబిరంలో కంటిపరీక్షలు చేయించుకుని అవసరమున్న వారు కళ్లద్దాలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సలహాదారుడు పసునూరి యుగంధర్‌రెడ్డి, ఉపసర్పంచ్ మంగ్యానాయక్, రావుల వెంకటయ్య, సత్యనారాయణ, జి.వెంకటయ్య, డాక్టర్ రసూల్, పి.శ్రీను, బద్రి, ఆంజనేయులు, చందునాయక్, ఆశావర్కర్లు,వైద్యారోగ్య సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

మీలా సత్యనారాయణ నేటి తరానికి ఆదర్శప్రాయులు



నవతెలంగాణ-సూర్యాపేట

ఉపాధ్యాయునిగా జీవితం ప్రారంభించి, వ్యాపారరంగంలో అడుగుపెట్టి, అంచెలంచెలుగా ఎదిగి తన వ్యాపారాన్ని విస్తరించి వేలాదిమందికి ఉపాధి కల్పించిన మీలా సత్యనారాయణ జీవితం నేటి యువతకు ఆదర్శమని సుధాకర్ పీవీసీ సంస్థల ఎండి మీలా సత్యనారాయణ కుమారుడు మీలా మహదేవ్ అన్నారు. మీలా సత్యనారాయణ 92వ జయంతి వేడుకలను మంగళవారం స్థానిక శాంతినగర్ మారుతి విద్యా మందిర్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మారుతి విద్యామందిర్ ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి మాట్లాడుతూ మీలా సత్యనారాయణ స్థాపించిన మారుతివిద్యామందిర్ ద్వారా వేలాది మంది విద్యార్థులు ఉచితంగా విద్యనభ్యసించారన్నారు.తమ పాఠశాలలో 500 మంది విద్యార్థులు చదువుతున్నారని, సుధాకర్ పీవీసీ సంస్థల ద్వారా విద్యార్థులకు ఉచితంగా హాస్టల్ వసతి, బస్సు సౌకర్యం కల్పిస్తున్నారని వివరించారు.పలు సేవా కార్యక్రమాలు నిర్వహించిన మీలా సత్యనారాయణ ధన్యజీవి అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో మీలా మహదేవ్, విజయకుమారి దంపతులు, మీలా వాసుదేవ్, వీరమణి దంపతులు, మీలా జయదేవ్, నిర్మల దంపతులు, మీలా రవిశంకర్, పార్వతి దంపతులు, మీలా సందీప్, స్రవంతి దంపతులు, మీలా సంజయ్,అనూష దంపతులు పాల్గొని మీలా సత్యనారాయణ, కమలమ్మలకు ఘనంగా నివాళు లర్పించారు.గాంధీనగర్ సమీపంలోని తోటలోని మీలా సత్యనారాయణ దంపతుల విగ్రహాల వద్ద నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో కేసీ మోహన్, కక్కిరేణి చంద్రశేఖర్, మారుతి స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీలతరెడ్డి, సత్యనారాయణరెడ్డి, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.

పేదలకు సహాయం చేస్తేనే సమాజంలో గుర్తింపు



హుజూర్‌నగర్ : ఆపదలో ఉన్న పేదలకు సహాయ సహకారాలు చేసినప్పుడే సమాజంలో సరైన గుర్తింపు లభిస్తుందని ప్రముఖ వ్యాపారవేత్త నల్లమల్ల సుబ్బారావు,ఏరియాస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ అన్నారు.మంగళవారం నల్లమల సుబ్బారావు సోదరుడు ఎన్నారై కీర్తిశేషులు నల్లమల చంద్రమౌళి పేరు మీదుగా ఆయన స్నేహితుడు పొట్టుమత్తు రామానందం కుమారుడు ఎన్నారై విజయనందసాగర్ ఆధ్వర్యంలో ఏరియాస్పత్రిలో 300 మంది పేదలకు అన్నదానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కీర్తిశేషులు ఎన్నారై చంద్రమౌళి అమెరికాలో స్థిరపడ్డప్పటికీ ఎంతోమంది హుజూర్‌నగర్, పరిసర గ్రామాల యువతకు ఉద్యోగాలు రావడానికి కృషి చేశారన్నారు.తాను స్థాపించిన సాఫ్ట్‌వేర్ కంపెనీలో కూడా ఉద్యోగాలు ఇచ్చారన్నారు.తాను అమెరికా వెళ్లినప్పటికీ మాతృగడ్డపై ఉన్న మమకారాన్ని ఆయన ఎప్పటికీ మరువలేదన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఓరుగంటి నాగేశ్వరరావు, నల్లమలచంద్రశేఖర్, అమరబోయిన సతీష్,గంగరాజు గాయత్రి,భాస్కర్, పొట్టుమత్తు విశ్వకాంత్, ఇందిరాల రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ -తుర్కపల్లి

రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ భూక్యా సుశీల రవీందర్ నాయక్ కోరారు. మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కంటి సమస్యలు ఉన్నవారు ప్రతి ఒక్కరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, కంటి అద్దాలు, మందులు ఉచితంగా అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పలుగుల నవీన్ కుమార్, సర్పంచ్ డొంకైన మల్లేష్, పిహెచ్‌సీ డాక్టర్ సుధీర్ రెడ్డి ,ఉపసర్పంచ్ పద్మా దేవేందర్, సిహెచ్‌ఓ రాజయ్య, పిఎసిఎస్ డైరెక్టర్ కోండ్ర ముత్యాలు, మాజీ సర్పంచులు సింగం వెంకటేశం, ధర్మారం యాదయ్య ,టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోనె జహంగీర్, వార్డు సభ్యులు సింగం సరస్వతి, గోనె గణేష్ ,బోసు కృష్ణ, అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన హైస్కూల్ విద్యార్థిని



నవతెలంగాణ -మోత్కూరు

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్, స్కర్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "స్టోరీ టెల్లింగ్ " జిల్లా స్థాయి పోటీల్లో మోత్కూర్ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని చామకూర తేజశ్రీ ద్వితీయ బహుమతి గెలుచుకుని రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ సందర్భంగా హెచ్‌ఎం పి.అంజయ్య మాట్లాడుతూ ఇంగ్లీష్ ఫోబియాను వీడి కష్టపడి చదివితే జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవచ్చన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన తేజశ్రీని ఆయనతో పాటు గ్రైడ్ టీచర్ బందారపు దుర్గాప్రసాద్, రాంరెడ్డి, రాంప్రసాద్, వెంకటయ్య, జి.వెంకటేశ్వర్లు, వెంకటాచారి, ప్రవీణ్, వెంకన్న తదితరులు అభినందించారు.

వ్యవసాయానికి నికరంగా కరెంటు సరఫరా చేయాలి

- రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి



నవతెలంగాణ- రామన్నపేట

రామన్నపేట మండలంలో రైతాంగానికి పగటి పూట నికరంగా 12 గంటల కరెంటు సరఫరా చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ ఎఈ కార్యాలయం ఎదుట సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించి, అనంతరం ఎఈ నరసింహకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతాంగానికి 24గంటల విద్యుత్ సరఫరా అని చెప్పుకుంటున్న చేతల్లో మాత్రం కనీసం 12 గంటల కరెంటు సరఫరా నికరంగా అందించడం లేదన్నారు. మండలంలో రైతాంగానికి పగటి పూట నిరంతరాయంగా 12గంటలు విద్యుత్ సరఫరా చేస్తే తోటలు తదితర పంటలకు తడి కట్టుకోవడానికి అనువుగా ఉంటుందన్నారు. కోతలు లేకుండా కరెంటు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, రైతు సంఘం మండల అధ్యక్షులు గన్నెబోయిన విజయభాస్కర్, పీఏసీఎస్ డైరెక్టర్ పాశం రాంరెడ్డి, ఎంపీటీసీ బడుగు రమేష్, నాయకులు బల్గూరి అంజయ్య, పిట్టల శ్రీను, బోళ్ళ వెంకన్న, రాపోలు ప్రభాకర్, మేకల జలెందర్, పెండెం బ్రహ్మయ్య, ఎర్ర కాటమయ్య, పండుగ రాజమల్లు, కూనూరు గణేష్ పాల్గొన్నారు.

జంతు సంరక్షణపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి ఉండాలి

- కలెక్టర్ పమేలా సత్పతి



నవతెలంగాణ -భువనగిరిరూరల్

జంతు సంరక్షణపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగి వుండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జంతు సంక్షేమ పక్షోత్సవంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు, కెబిజివి విద్యార్థినులకు నిర్వహించిన చిత్రలేఖనం, వ్యాస రచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన వారికి మంగళవారం కలెక్టరేటు మీటింగ్ హాలులో జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ బహుమతి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, జంతువుల పట్ల ప్రతి ఒక్కరూ కరుణ, ప్రేమ కలిగి వుండాలని, జంతు సంరక్షణ పట్ల ఏర్పాటు చేసిన చట్టాలపై అవగాహన కలిగి వుండాలని, ముఖ్యంగా విద్యార్థి దశ నుండే జంతు సంరక్షణ పట్ల అవగాహన కలిగించడానికి జిల్లాలో 185 ప్రభుత్వ పాఠశాలల్లో కరుణ క్లబ్స్ ఏర్పాటు చేసి విద్యార్థులలో ప్రతి క్లబ్ నుండి ఉత్సాహవంతులైన వారిని ఛైల్డ్ అంబాసిడర్ గా ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. మనుషులు జంతువుల మధ్య అనుబంధం తెలిపే "ఛార్లీ 777" చలన చిత్రాన్ని సమావేశ మందిరంలో విద్యార్థులకు ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా విద్యాశాఖ అధికారి నారాయణరెడ్డి, రాష్ట్ర జీవ జంతు కారుణ్య మండలి సభ్యులు మహేశ్ అగర్వాల్, తెలంగాణ గోశాల మండలి సభ్యులు రోజా, పశు సంవర్ధక శాఖ సహాయక సంచాలకులు డాక్టర్ ఐలయ్య, డాక్టర్ గోపిరెడ్డి, డాక్టర్ పండిట్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదలచేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్



నవతెలంగాణ-చౌటుప్పల్

రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్ మెంట్‌ను వెంటనే విడుదలచేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె శివకుమార్ డిమాండ్‌చేశారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్పులు, ఫీజు రీయింబర్స్ మెంట్ 4వేల కోట్ల బకాయిలు తక్షణమే విడుదలచేయాలని డిమాండ్‌చేశారు. పరీక్షల సమయం దగ్గర పడుతున్నా స్కాలర్‌షిప్పులు రాక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. రెండు సంవత్సరాలుగా స్కాలర్‌షిప్పులు విడుదలచేయకుండా విద్యార్థులు, విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. విద్యారంగానికి కేంద్ర బడ్జెట్‌లో పదిశాతం, రాష్ట్ర బడ్జెట్‌లో 30శాతం నిధులు కేటాయించాలని డిమాండ్‌చేశారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేద విద్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసేందుకు విద్యారంగానికి నిధులు కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించారు. ఈ సమావేశంలో సంఘం మండల ఉపాధ్యక్షులు తీగుళ్ల శ్రీనివాస్, నాయకులు శ్రావణ్, విక్రమ్, వంశీకృష్ణ, అంబేద్కర్, శివ, గోకుల్ పాల్గొన్నారు.

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వేలం నిర్వహణ

నవతెలంగాణ -భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లా ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో వివిధ కేసులలో పట్టుబడిన వాహనాలను మంగళవారం వేలం నిర్వహించినట్లు ఎక్సైజ్ సూపర్డెంట్ నవీన్ కుమార్, సిఐ నాగిరెడ్డి తెలిపారు. ఈ వేలం పాటలో రెండు కార్లు ఒక గూడ్స్ ట్రాలీని వేల నిర్వహించగా, ప్రభుత్వ ధర 5, 31,000 నిర్ణయించగా, వేలం ద్వారా ఏడు లక్షల 7,78,000 వచ్చినట్లు తెలిపారు. అశోక్ లైలాండ్ వాహనాన్ని రెండు లక్షల 25 వేలు ప్రభుత్వ ధర నిర్ణయించగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాకు చెందిన నాచారానికి సంబంధించిన ఆర్ మధు జీఎస్టీ తో కలిపి నాలుగు లక్షల పదిహేను వేల 360 రూపాయలకు వేలంలో దక్కించుకున్నట్లు తెలిపారు. హుండై ఎక్సెంట్ కారును ప్రభుత్వ ధర 1,53000 నిర్ణయించగా భువనగిరి మండలం వనపర్తి గ్రామానికి చెందిన పాండాల మైసయ్య జీఎస్టీతో కలిసి 1, 81,720 తీసుకున్నట్లు తెలిపారు. మరొక కారును ప్రభుత్వ ధర లక్ష యాభై మూడు వేలు నిర్ణయించగా మేడ్చల్ జిల్లాకు చెందిన ప్రవీణ్ కుమార్ 1,81,720 రూపాయలకు వివరములు దక్కించుకున్నట్లు తెలిపారు.

రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ- భువనగిరి రూరల్

ఉపాధిహామీ కూలీ, వ్యవసాయ కార్మికుడు బొల్లెపల్లి లక్ష్మయ్య సోమవారం పని ప్రదేశంలో కట్టెలు కొడుతూ గుండె నొప్పితో చనిపోయాడని , ఆయన కుటుంబానికి రూ.5లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు బొల్లెపల్లి కిషన్, పల్లెర్ల అంజయ్య మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్ష్మయ్యకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నదని ప్రభుత్వము లక్ష్మయ్య కుటుంబానికి అన్ని విధాల ఆదుకోవాలని కోరారు. వ్యవసాయ కూలీలకు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ కార్మికులకు రైతులుకు ఇస్తున్న రైతు బీమా లాంటి పథకాన్ని వ్యవసాయ కూలీలకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

2ను వాహనాలకు వేలం

నవతెలంగాణ -రామన్నపేట

ప్రొహిబిషన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ రామన్నపేటలో వివిధ ఎక్సైజ్ కేసులలో సీజ్ చేయబడిన రెండు ద్విచక్ర వాహనాలు, ఒక ఆటో ను ఫిబ్రవరి 2న వేలం పాట నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ శాఖ సీఐ నాగ లత మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల వారు ఈ వాహన వేలం పాటలో ఉదయం 8 గంటలకు ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్, రామన్నపేట లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలో 50శాతం డిపాజిట్ చేసి పేరు నమోదు చేసు కోగలన్నారు. ఈ వేలం పాటలో ఎలాంటి వాహనం కొనని వారికి డిపాజిట్ సొమ్మును తిరిగి ఇస్తామన్నారు.

50 వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ-భువనగిరిరూరల్

మండంలోని చీమలకొండూరు గ్రామంలో మంగ పర్వతాలు కురుమ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా, మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుంభం అనిల్ కుమార్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించారు. వారికి రూ.50 వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కండగా ఉంటుందని ఎవరు అధైర్య పడవద్దన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోట పెద్ద స్వామి, నాయకులు చిన్నం శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, పాక వెంకటేష్ యాదవ్, శెట్టి యాదగిరి పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మెన్ భర్త వర్సెస్ కౌన్సిలర్లు

- చైర్మెన్ భర్త ఒంటెద్దు పోకడ
- అసంతృప్తిలో కౌన్సిలర్లు
- డమ్మీలుగా మారామని బీఆర్ఎస్ కౌన్సిలర్ల ఆవేదన
- లెక్కేలేని కాంగ్రెస్ కౌన్సిలర్లు
- ఎమ్మెల్యేకు చెప్పుకోలేని స్థితిలో బీఆర్ఎస్ కౌన్సిలర్ల

నవతెలంగాణ-మోత్కూరు

మోత్కూరు మున్సిపాలిటీలో కోల్డ్‌వార్ నడుస్తోంది. మున్సిపల్ చైర్మెన్ తీపిరెడ్డి సావిత్రి భర్త మేఘారెడ్డి అంతా తానే అన్నట్టుగా వ్యవహరిస్తుండటం, ఆయన ఒంటెద్దు పోకడలతో కౌన్సిలర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పైకి మాత్రం అంతా సాఫీగానే కనిపిస్తున్నా చైర్మెన్ భర్త వ్యవహార శైలితో తమ ఇబ్బందులను కౌన్సిలర్లు తమ వారి వద్ద, విలేకరులతో అంతర్గత సంభాషణల్లో ఏకరువు పెడుతున్నారు. పేరుకు చైర్మెన్ భార్య అయినా పెత్తనం మొత్తం భర్తే చెలాయిస్తుండటంతో మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్లు అధికారులకు ఏ చిన్న పనో, బోరు మోటార్ కాలిపోయిందనో చెప్పినా 'సార్' కు చెప్తేనే చేస్తామని చెబుతుండటంతో తమ పరిస్థితి వార్డు మెంబర్ల కన్నా అధ్వానంగా తయారయ్యిందని వాపోతున్నారు. కౌన్సిలర్లు ఏ పని చెప్పినా తనకు తెలియకుండా చేయవద్దని మున్సిపల్ అధికారులకు హుకుం జారీ చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. తమను మాత్రం ఏ చిన్న పని కూడా చేయనివ్వడం లేదని, చైర్మెన్ భర్త మాత్రం అన్ని పనులు చేసుకుంటున్నారని, బిల్లుల ఆమోదానికే మూడు, నాలుగు నెలలకోసారి కౌన్సిల్ సమావేశాలు నిర్వహించి ఆ సమావేశాలను ఛాయ్, బిస్కెట్ సమావేశాల్లా మార్చారని వాపోతున్నారు. కౌన్సిలర్లుగా ఎన్నికై మూడేళ్లు గడుస్తున్నా వార్డుల్లో ప్రజలు సంతృప్తి చెందేలా పనులు చేయలేకపోతుండటంతో కౌన్సిలర్లుగా ప్రజలు తమను పట్టించుకోకపోవడంతో డమ్మీలుగా మారిపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రగతిలో కౌన్సిలర్లు చేసిన పనులకు కూడా తక్కువ బిల్లులు చేశారని, ఆ బిల్లులు కూడా ఏడెనిమిది నెలలకు గాని ఇవ్వకపోవడంతో ఫైనాన్షియర్ల వద్ద అధిక వడ్డీలకు తెచ్చి చెల్లించాల్సి వచ్చిందని పలువురు కౌన్సిలర్లు వాపోయారు. అధికార బీఆర్ఎస్ కౌన్సిలర్ల పరిస్థితే ఇలా ఉంటే ప్రతిపక్ష కాంగ్రెస్ కౌన్సిలర్లంతా మహిళలుకావడంతో వారిని పట్టించుకునే దిక్కే లేదు. అంతా తానే అన్నట్టుగా చైర్మెన్ భర్త వ్యవహరిస్తుండటంతో కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయం వైపు కూడా వెళ్లడం లేదు.



కాంగ్రెస్ కౌన్సిలర్ భర్తతో చైర్మెన్ భర్త ఘర్షణ

మున్సిపల్ కార్యాలయానికి ఓ పనిపై వచ్చిన కాంగ్రెస్ కౌన్సిలర్ భర్తతో కొన్నాళ్ల క్రితం చైర్మెన్ భర్త తీవ్ర ఘర్షణ పడ్డారు. 'మా కౌన్సిలర్లే కార్యాలయానికి ఎక్కువగా రారు.. నువ్వేందయ్య ఎప్పుడు చూసినా ఇక్కడే కనిపిస్తావ్' అని చైర్మెన్ భర్త ప్రశ్నించడంతో చైర్మెన్ భర్తగా మీరెలా వస్తున్నారో కౌన్సిలర్ భర్తగా నేను కూడా అలానే వస్తున్నానని చెప్పడంతో ఇద్దరి మధ్య మాటామాట పెరిగి తీవ్ర గొడవకు దారితీసింది. చైర్మెన్ భర్త, కౌన్సిలర్ భర్త గొడవ పడుతున్న విషయం తెలిసి విలేకరులు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లే సరికే వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఆ గొడవ సందర్భంగా కౌన్సిలర్ ను ఆరా తీయగా తమ వార్డులో మురికి కాల్వ తవ్వి మరమ్మతు చేయకుండా వదిలేసిన విషయమై కమిషనర్ దష్టికి తీసుకెళ్లానని, కౌన్సిలర్ గా నీ భార్య రాకుండా నువ్వెందుకు వచ్చావని అడిగితే చైర్మెన్ భర్తగా ఆయనెందుకు కార్యాలయంలో వచ్చి కూర్చుంటున్నారని ప్రశ్నించానని అన్నారు. కాంగ్రెస్ నుంచి ఐదుగురు మహిళా కౌన్సిలర్లు గెలువగా ఇద్దరు కౌన్సిలర్లు బీఆర్ఎస్ లో చేరారు. వార్డుల్లో సమస్యలను కమిషనర్ దష్టికి తీసుకెళితే ఆయన చైర్మెన్ భర్త అనుమతి లేకుండా ఏ పని చేయకపోవడం, చైర్మెన్ భర్తకు చెబితే దురుసుగా సమాధానం చెబుతుండటంతో అడగడం కూడా మానేశామని, మహిళా కౌన్సిలర్లుగా కనీస మర్యాద కూడా ఇవ్వడం లేదని కాంగ్రెస్ కౌన్సిలర్లు చెబుతున్నారు.

కాంగ్రెస్ కౌన్సిలర్ అసంతప్తి

కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో చేరిన కౌన్సిలర్ తీవ్ర అసంతప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. ఆ కౌన్సిలర్ గ్రామంలో కౌన్సిలర్‌ను కాదని మరో నాయకునికే ఎక్కువ ప్రాధాన్యత నిస్తుండటంతో ఆమె తీవ్ర అసహనంతో ఉన్నారు. కౌన్సిలర్, ఆ నాయకుడు ఇద్దరూ కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లో చేరిన వారే అయినప్పటికీ రెండు వర్గాలుగా విడిపోయి విభేదాలు తారాస్థాయికి చేరాయన్నది బహిరంగ రహస్యమే. తాను చెప్పిన పనులు చేయకుండా తన ప్రత్యర్థి నాయకుడు చెప్పిన పనులనే చేస్తుండటం, తనకు ప్రాధాన్యత ఇవ్వకుండా అవమానిస్తున్నారని కౌన్సిలర్ లోలోన రగిలిపోతున్నారు. తిరిగి కాంగ్రెస్ కు వెళ్లడమా లేక కౌన్సిలర్ పదవికే రాజీనామా చేయాలా అన్న ఆలోచన చేస్తున్నట్టు తెలుస్తోంది.

ఎమ్మెల్యేకు చెప్పుకోలేక మదన పడుతున్న బీఆర్ఎస్ కౌన్సిలర్లు

అంతా తానే అన్నట్టుగా చైర్మన్ భర్త వ్యవహరిస్తుండటంతో అసంతప్తితో ఉన్న కౌన్సిలర్లు తమ పరిస్థితిని ఎమ్మెల్యేకు చెప్పుకోలేక మదన పడుతున్నారు. చైర్మన్ భర్తకే ఎమ్మెల్యే ప్రాధాన్యతనిస్తుండటంతో అసంతప్తితో రగిలిపోతున్న కౌన్సిలర్లలో ఎవరూ సాహసించి ఎమ్మెల్యేకు చెప్పే ప్రయత్నం చేయడం లేదు. ప్రస్తుతం ఎన్నికల సంవత్సరం కావడం.. ఆ తర్వాత ఎవరు అధికారంలోకి వచ్చినా తమ పదవీకాలం ముగిసే సమయం దగ్గర వస్తుండటంతో ఇంకా తాము చేసేదేముంటుందని నిట్టూర్చుతున్నారు. ఇటీవలి కాలంలో వైస్ చైర్మెన్ వైఖరిలో కూడా మార్పు వచ్చిందని, ఆయన కూడా చైర్మెన్ భర్త తీరు పట్ల అసంతప్తితో ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్యేను కాదని కాంగ్రెస్ కౌన్సిలర్ల సపోర్ట్ తీసుకుని అసంతప్తితో ఉన్న కౌన్సిలర్లు చైర్మన్‌పై అవిశ్వాసం పెట్టే సహసమైతే చేయకపోవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. పార్టీ నాయకులెవరైనా విషయాన్ని ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్లి కౌన్సిలర్లతో మాట్లాడి వారికి ఏ విధమైన భరోసా ఇస్తారన్నది వేచి చూడాలి.

నిరుపేదలకు వరం డబుల్ బెడ్ రూం

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతమహేందర్‌రెడ్డి



నవతెలంగాణ -ఆలేరురూరల్

నిరుపేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు వరం లాంటిదని ఆలేరు శాసన సభ్యురాలు ప్రభుత్వ విప్పు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి అన్నారు .మంగళవారం ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మాట్లాడుతూ గ్రామానికి 64 ఇండ్లు మంజూరు కావడం నిర్మాణం పూర్తి చేయడంతో గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబాలు సంతోషంగా ఉన్నారన్నారు. సీఎం కేసీఆర్ నిరుపేదల పట్ల ఆపద్బాంధవుడు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి ,మండల ఎంపీపీ అశోక్ ,గ్రామ సర్పంచ్ లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ,ఉప సర్పంచ్ అనిత అంజయ్య ,తాసిల్దార్ రామకృష్ణ, మండల పార్టీ అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు జంగస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సింలు, పిఎసిఎస్ డైరెక్టర్ మల్లేష్, నర్సింలు మాజీ ఎంపీపీ అనసూయ ,మాజీ ఎంపీటీసీ బొంకూరి భాగ్యలక్ష్మి ,వార్డు సభ్యులు తోడేటి నరేందర్ ,జంగ పరశురాములు ,గుర్రాల బాలరాజు,నాయకులు పాల్గొన్నారు.



అర్హులకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని కిరోసిన్ డబ్బాతో నిరసన

నవతెలంగాణ -ఆలేరురూరల్

ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో అర్హులైన పేదవారికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు పంపిణీ చేయకుండా బీఆర్ఎస్ పార్టీకి చెందిన వారికి ఎంపిక చేశారని సమాచారం తెలవడంతో మంగళవారం ఆలేరు చేర్యాల రహదారిపై కిరోసిన్ డబ్బాతో గ్రామస్తుడు కోకల యాదగిరి వంటిపై కిరోసిన్ పోసుకొని నిరసన వ్యక్తం చేసాడు. గమనించిన పోలీసులు కిరోసిన్ డబ్బా గుంజుకొని ప్రాణాలు కాపాడారు. కాంగ్రెస్, బీజేపీ ఆధ్వర్యంలో సుమారు 200 మంది రోడ్డుపై నిరసన వ్యక్తం చేశారు. సమాచారం లేకుండా తహసీల్దార్ డ్రా చేయడం సరైనది కాదు అని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. 2:30 గంటల సమయంలో ప్రభుత్వం గొంగిడి సునీత మహేందర్ రెడ్డి ప్రారంభోత్సవానికి వస్తున్న సమయంలో వారిని కూడా అడ్డుకున్నారు. పోలీసులకు, గ్రామస్తులకు మధ్యన తోపులాట జరగడంతో పోలీసులు శాంతి చేయాల్సింది పోయి వారితో వాగ్వాదానికి దిగారు. గ్రామస్తులు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న శిలాఫలకానికి కట్టిన బ్యానర్‌ను తొలగించారు .టెంటు కుర్చీలు వేశారు. కుర్చీలు విరగొట్టారు. అంతటితో ఆగకుండా స్టేజి మీద విధ్వంసం సృష్టించారు. 115 మంది లబ్దిదారులు డబుల్ బెడ్ రూమ్ ల కోసం అప్లై చేసుకోగా 64 డబుల్ బెడ్ రూంఇండ్లు డ్రా సిస్టం ద్వారా ఎంపిక చేయమని చెప్పడంతో వాటిని లెక్కచేయకుండా కేవలం బీఆర్ఎస్ నాయకులకు అందజేస్తున్నారని స్థానిక ఎంపీపీ ఆరోపించారు. ఇల్లు భూమి లేని వారు 17 మంది ఉన్నారని వారిని కూడా గుర్తించి న్యాయం చేయాలని కోరారు. అనంతరం స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మాట్లాడుతూ అర్హులైన వారిని గుర్తించి వారికి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. దీంతో గొడవ సద్దుమణిగింది. నిరసన వ్యక్తం చేసిన వారిలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేశ్వరరాజు, గ్రామ శాఖ అధ్యక్షుడు విజేందర్ రెడ్డి ,ప్రధాన కార్యదర్శి చాడ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ ,నాయకులు కాటంరాజు, భాస్కర్ మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలి

నవతెలంగాణ -ఆలేరుటౌన్



చదువుతోపాటు హక్కుల సాధన కోసం విద్యార్థులు పోరాటాలు నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం విఆర్ కళాశాల ఆవరణలో సంక్రాంతి పండగ సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలలో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులంత ప్రశ్నించేతత్వాని అలవర్చుకోని చదువు పోరాటల సమ్మేళనంతో ముందుకు సాగాలన్నారు. విద్యార్థులు సమాజంలో మార్పు చెందించే దిశగా ప్రయాణం కొనసాగించాలని,దేశ భవిష్యత్తు విద్యార్థుల పైన ఆధారపడిన ఉండానిన్నారు.అందుకే లక్ష్య సాధనలో ముందు ఉండి సాధించుకోవాలనిన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాసుల నరేష్,మండల ఉపాధ్యక్షులు కంతి విక్రమ్, రాజేందర్, మాదాని నవీన్,పాషికంటి ఉదయ్ పాల్గొన్నారు.



పాతగుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ -యాదగిరిగుట్ట

యాదాద్రి అనుబంధ దేవాలయం పాత గుట్ట బ్రహ్మోత్సవాలు మంగళవారం స్వస్తివచనంతో ప్రారంభమయ్యాయి.ఉదయం ఆలయంలో నిత్య ఆరాధనల అనంతరం బ్రహ్మోత్సవాల్లో భాగంగా విశ్వ క్షెణ ఆరాధన స్వస్తి వచనము రక్షాబంధన కార్యక్రమాలు సాంప్రదాయపరంగా యజ్ఞాచార్యులు నిర్వహించారు.సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా ఆరాధనల అనంతరం మత్స్య గ్రహణ వేడుకలను చేపట్టారు.కార్యక్రమంలో చైర్మన్ బి నరసింహమూర్తి ,ఈవో ఎన్ గీత ,ఉప కార్య నిర్వహణ అధికారి భాస్కర్ శర్మ ,ఏఈఓ గజ్వేల్ రమేష్ బాబు,పర్యవేక్షకులు అలయ సిబ్బంది పాల్గొన్నారు.



పౌరహక్కులను కాపాడాలి

నవతెలంగాణ -మోత్కూర్

ప్రజల హక్కులకు భంగం కలగకుండా రాజ్యాంగం కల్పించిన పౌర హక్కులను కాపాడాలని జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ కోరారు. మోత్కూర్ మండలం అనాజీపురం గ్రామంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతి, మతం, కులం, లింగం భేదం లేకుండా పౌర హక్కులను కాపాడాలన్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ షేక్ అహ్మద్, ఎంపీడీవో పి. మనోహర్ రెడ్డి, సర్పంచ్ ఉప్పల లక్ష్మీ యాదయ్య, ఆర్ఐ శ్రీనివాస్, ఎస్సి హాస్టల్ వార్డెన్ ప్రసన్న, చుక్క వెంకన్న, బర్రె కిష్టయ్య, మాతంగి నర్సయ్య, బర్రె సత్తయ్య, నల్ల రామచంద్రు, మాతంగి నరేష్, బర్రె పాపయ్య, నల్ల ముత్తయ్య, పొట్టేపాక లక్ష్మి, మాతంగి ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆలేరు మున్సిపల్ చైర్మెన్‌పై అవిశ్వాసం దిశగా కౌన్సిలర్లు

నవతెలంగాణ -ఆలేరుటౌన్



ఆలేరు మున్సిపల్ చైర్మెన్ వస్పరి శంకరయ్య పై అదే అధికారాన్ని బీఆర్ఎస్‌కు చెందిన కౌన్సిలర్లతోపాటు ఒక ఇండిపెండెంట్ మరొక కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య ఒంటెద్ది పోకడలు పోతున్నాడని ఆరోపిస్తూ పదిమంది కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానాన్ని కలెక్టర్ కార్యాలయంలో అందజేశారు. గతంలో సైతం పలుమార్లు బాహాటంగానే మున్సిపల్ చైర్మెన్‌వైఖరిపై, వైస్ చైర్మెన్‌తో పాటు వ్యతిరేకంగా గళం విప్పినప్పటికీ రాష్ట్రప్రభుత్వ విప్ స్థానిక శాసన సభ్యురాలు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి కలగజేసుకొని కౌన్సిలర్లను భుజ్జగించారు. మున్సిపాలిటీలో నెలకొన్న సమస్యలు పరిష్కరించలేక అధికార పార్టీ ఆడుతున్న కొత్త నాటకం అని, అభివృద్ధి చేయడంలో పోటీ పడాల్సిన పాలకవర్గం మున్సిపాలిటీకి వచ్చే ఆదాయాన్ని ఎలా పంచుకోవాలో ఆలోచన చేస్తున్నారని అభివృద్ధికి కృషిచేసిపట్టణ అభివృద్ధిలో పురోగతి సాధించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. కౌన్సిలర్లను అధికార బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు సీనియర్ నాయకులు కలెక్టరేట్కు వెళ్లి పూజగించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. అభివృద్ధిలో పోటీ పడాల్సిన కౌన్సిలర్లు రెండోసారి అవిశ్వాస తీర్మానం చేపట్టేందుకు ప్రయత్నాలు చేపట్టడంపై పట్టణ ప్రజల్లో విస్తృతంగా చర్చ జరుగుతుంది. ఆలేరు మున్సిపాలిటీలో చైర్మన్ వస్పరి శంకరయ్య పై అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టే విషయమై అసంతృప్తులు గత కొంతకాలంగా అంతర్గత చర్చలు నిర్వహించారు. ఒక పది రోజుల నుండి గుట్టు చప్పుడు కాకుండా క్యాంపు రాజకీయాల నడిపినట్లు తెలుస్తుంది. గతంలో సైతం అవిశ్వాసంపై తీర్మానం చేసి రాష్ట్ర ప్రభుత్వ వింగిడి సునీత మహేందర్ రెడ్డి దగ్గరుండి భుజగించడంతో సద్దుమణిగింది. మున్సిపాలిటీలో పన్నెండు మంది కౌన్సిలర్లకు గాను, ఇండిపెండెంట్ ఒకరు, కాంగ్రెస్ ఒకరు, బీజేపీ ఒకరు, 9 మంది బీఆర్ఎస్ పార్టీకి చెందినవారు ఉన్నారు. మున్సిపల్ చైర్మెన్ శంకరయ్యతో సఖ్యతగా ఉంటూనే మీ తతాంగం పొందని నడిపిస్తున్నారని గుసగుసలను వినిపిస్తున్నాయి. జగిత్యాల ,తాండూరు ,వికారాబాద్ సరసన అవిశ్వాసంతో,ఆలేరు ,యాదగిరిగుట్ట మున్సిపాలిటీలు చేరాయని రాజకీయ విశ్లేషకులు చర్చిస్తున్నారు.

డబ్బుల కోసం అక్కను హత్య చేసిన తమ్ముడు

నవతెలంగాణ-చందంపేట

డబ్బుల కోసం ఆ కసాయి తమ్ముడు సొంత అక్కనే హత్యచేసిన సంఘటన మండలంలోని హంఖ్యాతండా గ్రామపంచాయతీ ఆవాసం రూప్లాతండాలో మంగళవారం ఆలస్యంగా వెలుగులోకొచ్చింది.డీఎస్పీ నాగేశ్వర్‌రావు తెలిపిన వివరాల ప్రకారం..హంఖ్యాతండాకు చెందిన కేతావత్ చిట్టి(30)భర్తతో 12 ఏండ్ల కింద విడిపోయి తన తల్లి రుక్మ వద్ద ఉంటుంది.కూలీ పనులకు వెళ్లి జీవనం సాగిస్తుంది.తన అన్న కేతావత్‌శ్రీనుకు, ఆమెకు కొన్ని రోజులుగా డబ్బుల విషయంలో గొడవలు జరుగుతున్నాయి.సోమవారం సాయంత్రం మద్యం సేవించాడు.ఈ క్రమంలో ఇంటి వద్ద ఉన్న తన అక్క చిట్టిపై రోకలిబండతో గట్టిగా మోదాడు. దీంతో చిట్టి రక్తపు మడుగులో కిందపడిపోగా అక్కడే ఉన్న మరో అన్న కూతురు కేతావత్ చంద్రకళ 108 వాహనానికి ఫోన్ చేసింది.దీంతో మృతురాలిని దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు.సంఘటనాస్థలాన్ని డీఎస్పీ నాగేశ్వర్‌రావు డిండి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పరుశరామ్, చందంపేట ఎస్సై యాదయ్యతో కలిసి పరిశీలించారు.మృతురాలి అన్న కేతావత్ భోజ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



జిల్లాలో గ్రంథాలయాల అభివృద్ధికి కృషి

నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.మంగళవారం స్థానిక జిల్లా కేంద్రగ్రంథాలయంలో జరిగిన 2023-24 బడ్జెట్ సమావేశంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సహకారంతో జిల్లాలో ఉన్న గ్రంథాలయాల అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. అదే విధంగా గ్రంథాలయాలలో పాఠ కులకు కావాల్సిన పుస్తకాలు, మౌలిక వసతులకల్పనకు కృషి చేస్తామని తెలిపారు.ఈ సమా వేశంలో గ్రంథాలయ కార్యదర్శి కేవీ సీతా రామశాస్త్రి, డైరెక్టర్ రియాజుద్దీన్, దుగ్యాల రవీందర్‌రావు, లైబ్రేరియన్స్ రంగారావు, భాస్కర్, శ్రవణ్, విజయభాస్కర్, సృజన, తదితరులు పాల్గొన్నారు.



కంటివెలుగు శిబిరాన్ని సందర్శించిన డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్

నవతెలంగాణ-చివ్వెంల



మండలపరిధిలోని తుల్జారావు పేట గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్ఓ హర్షవర్ధన్ సందర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దొంగరికోటేశ్వరరావు,డాక్టర్ పూజ, సూపర్‌వైజరు శేషయ్య, పీఎంఓఓ గంట పవన్‌కుమార్, రాజేందర్, ఏఎన్ఎంలు,ఆశాలు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆంగ్లభాషా నైపుణ్యాలు పెంపొందిస్తున్నాం

- జిల్లా విద్యశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ దేవరశెట్టి జనార్దన్

నవతెలంగాణ-సూర్యాపేట

గ్రామీణ ప్రాంత విద్యార్థుల్లో ఆంగ్లభాషా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా)చేస్తున్న కృషి గొప్పదని జిల్లా విద్యశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ దేవరశెట్టి జనార్దన్ తెలిపారు.మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఎల్టా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జిల్లా స్థాయి ఇంగ్లీష్ స్పెల్ విజర్డ్, స్టోరీ టెల్లింగ్ పోటీలను ప్రారంభించి ఆయన మాట్లాడారు.విద్యార్థులు ఆంగ్లభాషలో దారాళంగా మాట్లాడడానికి, చదవడానికి, ఇంగ్లీష్ పట్ల ఉన్న భయాన్ని పోగొట్టడానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు.ఆంగ్లభాషాభివృద్ధికి ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ టీచర్స్ అసోసియేషన్ చేస్తున్న కృషి అభినందనీయమని కొనియాడారు.ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులలో భాష పట్ల ఉన్న నైపుణ్యం, చిన్నారులు చెబుతున్న స్టోరీ టెల్లింగ్‌లో స్పష్టంగా కనబడుతుందన్నారు. జిల్లాలోని మొత్తం 80 మంది విద్యార్థులు స్టోరీటెల్లింగ్, స్పెల్ విజార్డ్ కాంపిటీషన్‌లో పాల్గొనగా ఉత్తమప్రతిభను చాటి ప్రథమ, ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు ప్రసంశాపత్రంతో పాటు మెమెంటోలను అందజేసి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయురాలు గోలి పద్మ, ఎల్టా జిల్లా అధ్యక్షుడు రామ్‌సుధీర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి పబ్బతి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు డేగల కృష్ణ, మండవ సైదులు, కనకయ్య, జిల్లాలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిన గైడ్ టీచర్లు పాల్గొన్నారు.

పట్టణానికి చేరుకున్న ఆర్టీసీ ప్రచారరథం

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్రవ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్న ఆర్టీసీ ప్రచారరథం, కళాజాత బృందం మంగళవారం పట్టణానికి చేరుకుంది.పట్టణంలోని పలు ప్రధానకూడళ్లలో కళాకారులు ఆటపాటలతో ఆర్టీసీ గొప్పతనాన్ని ప్రజలందరికీ అర్థ మయ్యేలా అవగాహన కల్పించారు. అనేక ఏండ్లుగా ఆర్టీసీలో వృద్ధులకు, విక లాంగులకు, జర్నలిస్టులకు, డయాలసిస్ రోగులకు, విద్యార్థులకు ఉచితంగాను రాయితీతో కూడిన సేవలను లాభాపేక్ష లేకుండా అందిస్తు న్నామన్నారు.అనుభవం కలిగిన డ్రైవర్లచే సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చుతూ ప్రయాణికుల ఆదరాభిమానాలు చూరగొన్న దన్నారు.అటువంటి ఆర్టీసీని ప్రజలందరూ ఆదరించాలన్నారు.ప్రయివేట్ వాహనాల్లో ప్రయాణం ప్రమాదకరమైనదని తెలిపారు.ఆర్టీసీ కల్పించే సౌకర్యాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఆర్‌సీ ఉపేందర్, జీఎంరావు, వార్డెన్ మంగ్తా పాల్గొన్నారు.



స.హ చట్టం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

చింతలపాలెం :సమాచారహక్కు రక్షణ చట్టం నూతన క్యాలెండర్‌ను తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్‌లలో ఇన్‌చార్జి తహసీల్దార్ వాజిద్‌అలీ, ఎస్సై కృష్ణారెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదయ్‌కుమార్, జిల్లా మీడియా కన్వీనర్ సంజీవరెడ్డి,జిల్లా జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, మండల అధ్యక్షులు మోతీరామ్, రాజశేఖర్‌రెడ్డి, ఆది పాల్గొన్నారు.



అసంపూర్తి రోడ్డు పనులు

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలపరిధిలోని నెమ్మికల్ దండు మైసమ్మ ఆలయ వద్ద 15 రోజులుగా రోడ్డువిస్తరణ పనులు కొనసాగుతుండగా అసంపూర్తి గా చేసిన పనుల కారణంగా తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి.రోడ్డు పనులు కొంతమేర చేసి వదిలివేయడంతో ఆ గుంతలో పడి రోజు ప్రమాదాలు జరుగుతున్నాయి.కనీసం సీసీరోడ్ల వెంట గుంతలలో మట్టి పోయకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారు.గుడి ముందురోడ్డు వెడల్పు పనులను అసంపూర్తిగా వదిలేసి ఇతర ప్రాంతాలలో చేయడం కారణంగా ఈ పనులు వదిలేసిన ప్రాంతంలోద్వి చక్ర వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నారు.ఒక్క మంగళవారం రోజే ఇద్దరు ఆ గుంతల్లో పడి గాయాలపాలైనట్టు స్థానికులు తెలుపుతున్నారు.అధికారుల స్పందించి అసంపూర్తిగా ఉన్న పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.



ఉచిత పశువైద్య శిబిరం

నవతెలంగాణ-పెన్‌పహాడ్

మండలపరిధిలోని అనంతారం గ్రామములో పశు వైద్య,పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు అనంతారం పశువైద్య అధికారి యర్రంశెట్టి కిరణ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి సూర్యాపేట జిల్లా పశువైద్య, పశు సంవర్ధక అధికారి, డా డి.శ్రీనివాస్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.రైతులకు సకాలంలో చూడి కట్టించడం వల్ల రైతులు పొందే లాభాల గురించి, పశు వుల పోషణలో పచ్చిమేత యొక్క ఆవశ్యకతను వివరించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ శ్రీనివాసరెడ్డి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా 56 పశువులకు,గర్భకోశ వ్యాధులకు, 20 ఆడదూడలకు బ్రూసెల్లోసిస్ టీకాలు, 10 కుక్కలకు యాంటీరేబీస్ టీకాలు వేశారన్నారు.ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారిణులు జయసుధ, డాక్టర్ బాల్తుశ్రీజ, వైద్యాధికారి వెంకన్న పాల్గొని పశువులకు వైద్యం అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి, వెటర్నరీ అసిస్టెంట్ స్వరూప్, గోపామిత్రలు వెంకన్న, సైదులు,జుబేర్, ఇమామ్, సంతు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో గుడిసె దగ్ధం

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని మాలిపురం ఐదో వార్డులో మంగళవారం జంగాల కాలనీలో తిరుపాటి గోవర్ధన్‌కు చెందిన గుడిసె విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధఎమైంది. పలువురు స్పందించి మంటలను ఆర్పడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

నేడు కోదండపురంలో కొబ్బరికాయల వేలం పాట

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

మండలంలోని కోదండపురం గ్రామంలో గల శ్రీ పద్మావతి గోదాదేవిల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షిక ఉత్సవాలు ఈనెల 10వ తేదీన మొదలై 16వ తేదీతో ముగుస్తాయని, ఈ సందర్భంగా నిర్వహించే జాతరను పురస్కరించుకొని నేడు కొబ్బరికాయల వేలంపాట ఉదయం 11 గంటలకు ఆలయ ప్రాంగణంలో, కమిటీ నిబంధనలకు లోబడి ఉంటుందని ఆలయ కమిటీ చైర్మెన్ ముచ్చర్ల ఏడుకొండలుయాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఆసక్తి గలవారు వేలంపాటలో పాల్గొనవచ్చని పేర్కొన్నారు..

సీపీఐ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-మర్రిగూడ

మండలకేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల కార్యదర్శి ఈదుల భిక్షంరెడ్డి ప్రారంభించారు.మొదటి సభ్యత్వాన్ని మండలసెక్రెటరీ లపంగి రవికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు బూడిద సురేష్, సీనియర్ నాయకులు ఎరుకల యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు విష్ణు సహస్రనామ పారాయణం

నవతెలంగాణ-మిర్యాలగూడ

భీష్మ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని నేడు మిర్యాలగూడ పట్టణంలోని ఎన్నెస్పీ క్యాంపు క్రీడా మైదానంలో నిర్వహిస్తున్న శ్రీవిష్ణు సహస్ర నామ పారాయణం జయప్రదం చేయాలని మున్సిపల్ చైర్మెన్, ప్రోగ్రాం కన్వీనర్ తిరునగరు భార్గవ్ కోరారు. మంగళవారం రైస్ మిల్లర్స్ భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహాభారత పర్వంలో ధర్మం గురించి బోధించిన భీష్మ పితామహుడిని స్మరిస్తూ చేసే పారాయణం ఎంతో ఉత్కృష్టం అయినదని పేర్కొన్నారు. శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి వారి పర్యవేక్షణలో అహోబిల రామానుజ జీయర్, దేవనాథ రామానుజ జీయర్ ల సమక్షంలో ఉదయం తీర్థ గోష్టి, శోభా యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సమావేశంలో రైస్‌మిల్లర్స్ ప్రతినిధులు కర్నాటి రమేష్, బండారు కుశలయ్య, గౌరుశ్రీనివాస్, విజయ్‌కుమార్, నాగలక్ష్మి భార్గవ్ పాల్గొన్నారు.

పార్థివదేహానికి నివాళులు

నవతెలంగాణ-చివ్వెంల



మండలకేంద్రానికి చెందిన కోడి అర్జున్(20) పార్థివదేహాన్ని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు, వైస్‌ఎంపీపీ జూలకంటి జీవన్‌రెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు.వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు, జేజేఆర్‌యూత్ సభ్యులు పాల్గొన్నారు.

'కంటివెలుగు'ను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-సూర్యాపేట

పేద ప్రజల సురక్షిత ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని 5వ వార్డు కౌన్సిలర్ షేక్ భాషామియా తెలిపారు.మంగళవారం స్థానిక దురాజ్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కంటివెలుగు శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు.సీఎం కేసీఆర్ సారథ్యంలో విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డిల నేతృత్వంలో జిల్లాలో నిర్వహించబడుతున్న కంటివెలుగు కార్యక్రమం ప్రజల కంటి సమస్యలను తొలగించడానికి చక్కటి పరిష్కారమన్నారు.బంగారు తెలంగాణలో ఆర్థిక,సామాజిక అభివృద్ధి తో పాటు సురక్షితమైన ఆరోగ్యమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నామని కొనియాడారు.స్థానిక ఐదో వార్డులో ప్రారంభించబడిన కంటి వెలుగు శిబిరంలో ప్రతిరోజు కంటి పరీక్షలు చేసి అవసరం మేరకు కళ్లద్దాలను అందజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌జీకేడీ ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, వార్డు స్పెషల్ ఆఫీసర్ ఎండి గౌసుద్దీన్, మెప్మా ప్రాజెక్ట్ అధికారి రమేష్‌నాయక్, వార్డు కార్యక్రమం పర్యవేక్షణ అధికారి ప్రభాకర్, మెప్మా సిబ్బంది ఉమారాణి, రాజు, జవాన్ నరసింహ, పారిశుద్ధ్య సిబ్బంది, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీకాంత్, మెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోడల్‌స్కూల్‌లో అడ్మిషన్లు ప్రారంభం

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

మండలకేంద్రంలోని మోడల్‌స్కూల్‌లో 2023-24 విద్యా సంవత్సరానికిగాను అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఆరవ తరగతిలో 100 సీట్లు, 7 నుండి 10వ తరగతిలో తెలంగాణ ప్రభుత్వ వెబ్‌సైట్‌ను సందర్శించి ఈనెల 15లోగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు.

ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎంపీపీ

నవతెలంగాణ -బొమ్మలరామరం

మండలంలోని ఫక్కీర్ గూడెం గ్రామంలో ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి సందర్శించారు. మన ఊరు మన బడి నిధులతో పూర్తయిన పనులను పరిశీలించారు. అనంతరం పాఠశాల



అసెంబ్లీలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గణేష్, ఎంపీటీసి బోయిని లత నర్సింహ,సోలిపేట్ సర్పంచ్ నవీన్ గౌడ్,కట్ట శ్రీకాంత్ గౌడ్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

'డబుల్ బెడ్ రూం ఇండ్ల ఎంపికలో అనర్హుల పేర్లు'

నవ తెలంగాణ -ఆలేరు టౌన్

మండల కేంద్రంలో ప్రభుత్వం నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దరఖాస్తుల స్వీకరణ ఎంపికలో అనర్హులు ఉన్నారని బీజేపీ నాయకులు బందెల సుభాష్ మండల కేంద్రంలో మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దాదాపు ఎక్కువ మొత్తంలో అధికార పార్టీ వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించినట్లు తెలుస్తుందని తెలిపారు. ఆలేరులో అసలైన అర్హులు లబ్ధిదారులకు అన్యాయం జరిగితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

' అధికార పక్షానికి అనుకూలంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు'

నవతెలంగాణ -ఆలేరురూరల్

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో అధికార పక్షానికి అనుకూలంగా వ్యవహరించారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ గ్రామ కార్యదర్శి గడ్డం నాగరాజు ఆరోపించారు. ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో ఒక ప్రకటనలో మాట్లాడుతూ నిరుపేదలైన అర్హులు ఉన్నప్పటికీ అధికార పక్షానికి అనుకున్న వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు జరుగుతుందని దానికి పాలక అధికార పార్టీ వ్యవహరించాలని విమర్శించారు అర్హులైన వారికి ఇంట్లో పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

సబార్డినేటర్‌కు ఆత్మీయ వీడ్కోలు

నవతెలంగాణ-గుండాల



గుండాల మండల పరిషత్ కార్యాలయంలో సుదీర్ఘ కాలం పని చేసిన సబార్డినేటర్ బోనగిరి మల్లయ్యకు మంగళవారం ప్రజాప్రతినిధులు,కార్యాలయ సిబ్బంది ఆత్మీయ వీడ్కోలు పలికారు. మండల పరిషత్ కార్యాలయంలో 40ఏళ్లుగా సబార్డినేటర్ గా పని చేస్తున్న మల్లయ్య పదవీ విరమణ చేయగా,ఆత్మీయ పదవీ విరమణ వీడ్కోలుసన్మాన సభ నిర్వహించి అధికారులు ,ప్రజాప్రతినిధులు,సిబ్బంది ఆయన్ను ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ మాట్లాడుతూ సబార్డినేటర్ మల్లయ్య ఎంతో నిబద్దతతో తన విధులు నిర్వర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీఓ కొమ్మగల్ల యాదగిరి,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ఎండి ఖలీల్,వైస్ ఎంపీపీ ఎం. మహేందర్ రెడ్డి,మార్కెట్ వైస్ చైర్మన్ ఎం.శ్రీనివాస్,ఎంపీడీఓ లు జి శ్రీనివాసులు,వీరస్వామి, తహశీల్దార్ జ్యోతి సర్పంచ్ లు సైదులు, రాంరెడ్డి, బాలకృష్ణ, భిక్షమయ్య, అబ్బులు, ఎంపీటీసీలు శ్రీశైలం, నరేష్, మహేష్, అలివేలు నాయకులు సోమిరెడ్డి, రాములు ,ప్రకాష్, రవికుమార్, అంజిరెడ్డి, శ్రీనివాస్,బాల్ రెడ్డి అధికారులు పాల్గొన్నారు.

'బూత్ కమిటీలను బలోపేతం చేద్దాం'

నవతెలంగాణ - భువనగిరి

బూత్ కమిటీలను బలోపేతం చేద్దామని బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి.శ్యాంసుందర్‌రావు అన్నారు. మంగళవారం ఆ పార్టీ నియోజకవర్గ సక్రియ బూత్ సమావేశం భువనగిరి అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ చిక్క కృష్ణ అధ్యక్షతన స్థానిక ఎస్‌వీ కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ పాలక్ బాలయ్య ,బీజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతంశెట్టి రవీందర్ గారు,పాశం భాస్కర్ ,రాష్ట్ర నాయకులు వేముల అశోక్,కర్నాటి ధనుంజయ, జిట్టా బాలకృష్ణ రెడ్డి సి.ఎస్.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

నవతెలంగాణ -కేతపల్లి

ప్రభుత్వ ఉద్యోగుల ప్రజల పట్ల బాధ్యతగా పనిచేసినప్పుడే తగిన గుర్తింపు ఆదరణ ఎల్లప్పుడూ ఉంటాయని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. కేతపల్లి ఎంపీడీఓ కార్యాలయంలో మండల పంచాయతీ అధికారి పుల్లాసి భాగ్యవతి ఉద్యోగ విరమణ మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆమెను అభినందించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి పప్పుని స్వర్ణలత ఎంపీపీ పేరు మాల శేఖర్ నకిరేకల్ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి సహకార సంఘం చైర్మన్ బొల్లా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

పదిరోజులకే పగుళ్లు

- చిట్యాల నుండి తుమ్మలగూడెం వరకు తారు రోడ్డు

నవతెలంగాణ -రామన్నపేట

కొత్తగా వేసిన తారు రోడ్డు పదిరోజులకే పగుళ్ల



వచ్చాయి. ఎన్నో ప్రాణాలను బలిగొన్న, ఎంతోమందిని గాయాల పాలు చేసి వికలాంగులను చేసిన భువనగిరి - చిట్యాల రోడ్డును పూర్తిస్థాయిలో మరమ్మతులు చేయాలని, కొత్త రోడ్డు వేయాలని ప్రజల మొరను ఆలకించి, విజ్ఞప్తులను పరిశీలించి రోడ్డు రెన్యువల్ చేస్తూ ప్రభుత్వం నాలుగు కోట్ల రూపాయలను మంజూరు చేసింది. చిట్యాల నుండి తుమ్మల గూడెం వరకు తారు రోడ్డును పది పదిహేను రోజుల కితం వేశారు. ప్రజలు ఎంతో సంతోషించారు ఇకనుండి ప్రమాదాలు జరగవని ఆనందంగా ప్రయాణం సాగించవచ్చని అనుకునే లోపే మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో లక్ష్మీ ప్రసన్న పెట్రోల్ బంక్ ఎదురుగా కొత్తగా వేసిన తారు రోడ్డు సుమారు మూడు మీటర్ల వెడల్పుతో 30 మీటర్ల వరకు తార్ రోడ్డు మధ్యకు చీలిపోయి ఒకవైపు జారిపోయింది. దీంతో పలుచోట్ల నిలువుగా పలుగులు ఏర్పడ్డాయి. రోడ్డు బాగుందని ఏమాత్రం ఆదమరచి ఆ రోడ్డుపై ప్రయాణం చేసిన ఈ పగుళ్లచోట కుదుపులకు గురికాక తప్పడం లేదు ప్రమాదం జరిగే అవకాశాలు కూడా ఉన్నాయి. ఆర్ అండ్ బి అధికారులు నిలువుగా



చెలి పగుళ్లు ఏర్పడిన చోట డస్ట్ పోసి చేతులు దులుపుకున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

పగిలిన చోట పూర్తిస్థాయి మరమ్మతులు చేస్తాం

ఆర్అండ్‌బి ఏఈ రాజశేఖర్ రెడ్డి

రెన్యువల్ వర్క్ లో భాగంగా కొత్తగా చిట్యాల నుండి తుమ్మల గూడెం వరకు వేసిన తారు రోడ్డుపై భారీ వాహనం ప్రయాణిస్తున్న సమయంలో టైర్ పంచర్ కావడం వల్ల కొత్తగా వేసిన ఆ రోడ్డు ఇంకా గట్టి కాకముందే వీల్ ఇనుప రిమ్‌తో రోడ్డుపై లారీ నడవడం వల్ల రోడ్డు కొంతమేర జారిపోయింది. పగుళ్లు ఏర్పడం వల్ల ఎలాంటి ప్రమాదం జరగకూడదనే ఉద్దేశంతో డస్ట్ వేసాం. ఒకటి రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో మరమ్మతులు చేస్తాం.

జెడ్పీచైర్మెన్ నరేందర్ రెడ్డి పరామర్శ

నవతెలంగాణబి - నార్కట్‌పల్లి

చెరువుగట్టు దేవస్థానము మాజీ ధర్మకర్త మారుపాకల ప్రభాకర్ రెడ్డి తండ్రి శంకర్ రెడ్డి



ఇటీవల మరణించగా,వారి నివాసానికి మంగళవారం జిల్లా పరిషత్ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి వెళ్ళి,చిత్ర పటానికి పూల మాల వేసి,కుటుంబ సభ్యులను పరామర్శించారు .ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మేకల రాజి రెడ్డి , బి.ఆర్.ఎస్ నాయకులు మేకల కరుణాకర్ రెడ్డి ,రేగట్టె వెంకట్ రెడ్డి ,దొడ్డి యాదయ్య ,మేకల వెంకట్ రెడ్డి ,రేగట్టె శంకర్ రెడ్డి ,దెండె శంకర్ తదితరులు పాల్గొన్నారు.

క్యాన్సర్ పై అవగాహన తప్పనిసరి

నవతెలంగాణ-మర్రిగూడ



క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని స్పార్శ్వ క్యాన్సర్ కేర్ వ్యవస్థాపకులు, కార్యదర్శి డాక్టర్ చతుర్వేది అన్నారు. మంగళవారం మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో నో వర్షిస్ సహకారంతో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లకు సంపూర్ణ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ ఆయన మాట్లాడారు. యువకులు టొబాకో, ఆల్కహాల్ కు దూరంగా ఉండాలని తద్వారా 90% క్యాన్సర్ నివారించవచ్చని సూచించారు. 30 సంవత్సరాల పైబడిన మహిళలు వ్యక్తిగత పరిశుభ్రత తప్పనిసరి అని నోటి, రొమ్ము గర్భాశయ ముఖ ద్వారాల వద్ద క్యాన్సర్ బారిన పడే అవకాశాలు ఉన్నాయని వివరించారు.అవగాహన కలిగి ముందస్తు జాగ్రత్త ద్వారా క్యాన్సర్ బారిన పడకుండా తమను తాను కాపాడుకోవచ్చని అన్నారు. క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఉచిత వైద్యం అందించబడుతుందని తెలిపారు. ఈ సందర్భంగా 87 మందికి క్యాన్సర్ వైద్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బృందం కమిటీ సభ్యులు, సరిత, ఏవి రమణ, వైద్యులు, భావన, సింధు, తనుజ మాలతి, కృష్ణ, సాహితి తదితరులు, పాల్గొన్నారు.

మాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

- జెడ్పీచైర్మెన్ బండ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ - నార్కట్‌పల్లి

గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని జెడ్పీచైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని గోపాలయపల్లి గ్రామంలో 30 లక్షలతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తూ వ్యవసాయ రంగంలో ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లే



స్థాయి నుంచి మన తెలంగాణకే ఇతర ప్రాంతాల కూలీలు లేకుంటే వ్యవసాయాన్ని పూర్తిస్థాయిలో చేయలేని స్థాయికి ఎదిగామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామ సర్పంచ్ గోసుల భద్రాచలం చెరువు గట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి ఎంపీడీవో గుండాగోని యాదగిరి గౌడ్ పంచాయతీరాజ్ ఆర్డబ్ల్యూఎస్ అసిస్టెంట్ ఇంజనీర్లు పాలమోహన్ అరుణ్ కుమార్ ఆ గ్రామ మాజీ ఎంపీటీసీలు గాలి నరసింహ, గోసుల సుజాత మచ్చ ముత్యాలు మాజీ సర్పంచ్ నాంపల్లి జనార్దన్ పంచాయతీ కార్యదర్శి ఆంజనేయులు వార్డు సభ్యులు బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

రూ.5వేల ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ -భువనగిరిరూరల్

మండలంలోని ముస్యాల పల్లి ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పసనారి స్వామి మాదిగ తండ్రి యాదగిరి ఇటీవలనే అనారోగ్యంతో మరణించగా, ఆయన కుటుంబానికి ఎమ్మార్పీఎస్ తరపున చిలకమారి గణేష్ మాదిగ రూ.5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింతల శంకర్ మాదిగ, సురపంగా సుగుణ, నత్తి కృష్ణ మాదిగ, కొండమడుగు రాములు, కోట సుధాకర్, పసనారి మనమ్మ , సిరిపంగ లాలయ్య , పసనారి రాములు పాల్గొన్నారు.

పోటీలు నిర్వహించడం అభినందనీయం

నవతెలంగాణ - భువనగిరి

తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశ పెట్టినందు వల్ల,విద్యార్థుల్లో ఇంగ్లీష్ అంటే ఉండే భయాన్ని తొలగించేందుకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ పోటీలను నిర్వహించడం చాలా సంతోషమని భువనగిరి మండల విద్యాధికారి నాగవర్ధన్ రెడ్డి అన్నారు.ఆంగ్ల భాష గురించి,ఆంగ్లం అంటే ఉండే భయాలను తగ్గించడానికి మరియు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడానికి ఎల్టా ముందుకు వచ్చిందన్నారు. మంగళవారం జిల్లా స్థాయిలో 17 మండలాల నుండి 'స్పెల్ విజార్డ్ ' మరియు 'స్టోరీ టెల్లింగ్' పోటీలలో గెలుపొందిన నలుగురు విద్యార్థులకు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు. రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు ఫిబ్రవరి 13న హైదరాబాద్ లో పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్టా జిల్లా అధ్యక్షులు పెసరు లింగారెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కృష్ణారెడ్డి,అశోక్ రెడ్డి, సైదులు, ఎస్.కృష్ణ,పి.వీ.స్వామి, గీతా కుమారి, వనిత, జయంత,భాస్కర్ రెడ్డి,సీనా రెడ్డి,వెంకన్న పాల్గొన్నారు.

బీర్ల ఐలయ్య పూజలు

నవతెలంగాణ -తుర్కపల్లి

మండలంలోని మాదాపూర్ గ్రామంలో అంగరంగ వైభోపేతంగా నిర్వహిస్తున్న శ్రీ భ్రమరంభ మల్లికార్జున స్వామీ వారి బ్రహ్మోత్సవాలలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బీర్ల ఐలయ్య మంగళవారం పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయనను కాంగ్రెస్ నాయకులు, గ్రామస్తులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈకార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

నేడు యాదాద్రి నూతన బస్ స్టేషన్ ప్రారంభం

ప్రారంభించనున్న మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ -భువనగిరి రూరల్

రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్ రెడ్డి బుధవారం నేడు ఉదయం 8.45 గంటలకు యాదగిరిగుట్టలో యాదాద్రి నూతన బస్ స్టేషన్ ను ప్రారంభిస్తారని యాదగిరిగుట్టఆర్టీసి డిపో మేనేజర్ బి శ్రీనివాస గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎ సందీప్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

శారీరక వ్యాయామం అవసరం

నవతెలంగాణ -ఆలేరురూరల్

మనిషి సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలంటే శారీరక వ్యాయామం చాలా అవసరమని గ్రామ సర్పంచ్ కోటగిరి జయమ్మ అన్నారు. మంగళవారం ఆలేరు మండలం కొల్హారు గ్రామంలో హనుమాన్ వ్యాయామశాల ఆధ్వర్యంలో క్రికెట్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కావలసిన సామాగ్రికి విరాళంగా వార్డు సభ్యులు గంగరాజు రామకృష్ణ 15వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గాజుల లావణ్య వెంకటేష్ ,గ్రామ శాఖ అధ్యక్షుడు జనగాం పాపిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కిష్టయ్య, పాల సెంటర్ డైరెక్టర్ దార సురేష్ ,నాయకులు యాదగిరి యువకులు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగుతో పేదల కండ్లల్లో వెలుగులు నింపుతున్న కేసీఆర్

నవతెలంగాణ -చండూర్



కంటి వెలుగుతో పేదల కండ్లల్లో వెలుగులు నింపుతున్నరాని ఎంపీటీసీ గొరిగే సత్తయ్య అన్నారు. మంగళవారం గట్టుప్పల మండలంలోని కమ్మ గూడెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎంపీటీసీ గొరిగే సత్తయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోలి ప్రసాద్, ఉప సర్పంచ్ వీరాస్వామి, డాక్టర్ సాయి ప్రకాష్, డిసిఓ సుమంత్ ఆచారి, పీఎంఓ అనిత, ఆశా వర్కర్లు అంగన్వాడి టీచర్లు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్టీసీ లో ప్రయాణం సురక్షితం

● డిపో మేనేజర్ వెంకటమ్మ

నవతెలంగాణ- నార్కట్‌పల్లి

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితమని ప్రజలందరూ ఆర్టీసీని ఆదరించాలని, డిపో మేనేజర్ వెంకటమ్మ పేర్కొన్నారు. మంగళవారం ప్రజల వద్దకు ఆర్టీసీ కార్యక్రమంలో భాగంగా ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో నిర్వహించారు . సందర్భంగా ఆమె మాట్లాడుతూ బస్సు పాసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్యారేజ్ ఇంచార్జి యాసిన్ అలీ , ఏడీసీ మదనా చారి, మెకానిక్ శ్రీనివాస్, సిస్టం సూపర్ వైజార్ సుధాకర్, గ్రామ సర్పంచ్ మేడి పుష్పలత-శంకర్, వార్డు మెంబర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.

10న రాష్ట్ర కార్యవర్గ సమావేశం

నవతెలంగాణ -నల్లగొండ రూరల్

ఫిబ్రవరి 10 న సమాచార హక్కు చట్టం పరిరక్షణ సమితి ప్రసంగం రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించనున్నట్లు ఆ సంఘం జాతీయ చైర్మన్ డాక్టర్ బొమ్మరబోయిన కేశవులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమాచార హక్కు పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో నల్లగొండ పట్టణం తిరుమల నగర్ స్థానిక ఆఫీసులో జిల్లా కార్యవర్గం సమావేశమై రేపు ఫిబ్రవరి 10వ తారీఖున జరగబోయే రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి జరిగే ఏర్పాట్లపై జిల్లా కన్వీనర్ శ్రీ కత్తి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష చేయడం జరిగింది దన్నారు ఈ కార్యక్రమంలో జాతీయ అపెక్స్ కమిటీ కన్వీనర్ శ్రీ వైద్యం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై కార్యవర్గ సమావేశాన్ని కొరకు పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జీనుగు వెంకట్ రెడ్డి మహిళా కార్యకర్తలు శ్రీమతి జీనుగు జ్యోతి రెడ్డి శ్రీమతి చింతపల్లి సదాలక్ష్మి అడ్వైసింగ్ కమిటీ మెంబర్ శ్రీ యాట మల్లయ్య మరియు కట్ట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

అబిద్‌కు చెస్ ఛాంపియన్ షిప్

నవతెలంగాణ-మిర్యాలగూడ

సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్- 15 చెస్ ఛాంపియన్ షిప్ పోటీల్లో విజేతగా నిలిచిన ఎండి



ఆబిద్‌ను మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ మంగళవారం సత్కరించారు.ఈ మేరకు సోమవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఆబిద్‌కు పూలమాలలు వేసి శాలువా కప్పి సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన మిత్రుడు, సామాజిక సేవకుడు, నటుడు, నిర్మాత మూసా అలీఖాన్ మనవడు ఆబిద్ చిన్ననాటి నుంచి చెస్ లో అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ అనేక పోటీలలో విజేతగా నిలుస్తూ మిర్యాలగూడ ఖ్యాతిని దశదిశలా వ్యాపింప చేస్తున్నాడని ప్రశంసించారు.తాజాగా మూడు జిల్లాల పరిధిలో నిర్వహించిన ఛాంపియన్‌షిఫ్ 2023 పోటీలలో ట్రోఫీని కైవసం చేసుకుని విజేతగా నిలవడం అభినందనీయమన్నారు.రానున్న రోజుల్లో మిర్యాలగూడ పేరును ప్రపంచస్థాయికి తీసుకెళ్లాలని ఆకాంక్షించారు.అబిద్ ను ఇంతలా తీర్చిదిద్దిన మూసాఅలీఖాన్‌తో పాటు తల్లిదండ్రులు రూబియా ఫెరోజ్, ఎండి ఫెరోజ్‌లను అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేయాలి

నవతెలంగాణ -నల్లగొండడెస్క్

మన ఊరు మనబడి, మనబస్తీ మనబడి కార్యక్రమంలో భాగంగా నేడు నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి ప్రారంభించనున్న పట్టణంలోని 35వ వార్డ్ పద్మ నగర్ కాలనీలో ఏర్పాటు చేసిన మిర్యాల కమలమ్మ పాఠశాల, అదేవిధంగా 11వ వార్డు కతాలగూడలోని ఎంపీపీఎస్ పాఠశాలను మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వి రమణాచారి మున్సిపల్ సిబ్బందితో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి పాఠశాలల ను ప్రారంభిస్తారని, పాఠశాల ప్రారంభోత్సవానికి కావలసిన అన్ని ఏర్పాట్లు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. పట్టణంలోని 47 వ వార్డులో ఏర్పాటుచేసిన విద్యానగర్ అమృత్ పార్కును కూడా తనిఖీ చేశారు. పార్కును కూడా శాసనసభ్యులు ప్రారంభించనున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డ్ కౌన్సిలర్ గుర్రం ధనలక్ష్మి,



11వ వార్డ్ కౌన్సిలర్ కంకణాల లక్ష్మమ్మ, 47 వ వార్డు కౌన్సిలర్, మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ ఏసిపి నాగిరెడ్డి, డీఈలు నరసింహారెడ్డి, వెంకన్న, ఏఈలు దిలీప్, రవీందర్, ప్రవీణ్, ఎస్ఐలు ముర్తుజా, శంకర్, జెపిఓ కాదర్, ఎంపీపీ ఎస్.ప్రధానోపాధ్యాయులు టి.పరమేష్, హరితహారం, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లిష్ గ్రామర్ అండ్ కమ్యూనికేషన్ గ్రంథం ఆవిష్కరణ

నవతెలంగాణ -నార్కట్‌పల్లి

మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఆంగ్లవిభాగ అధ్యాపకులు దండా రవిందర్ రెడ్డి రచించిన ఇంగ్లిష్ గ్రామర్ అండ్ కమ్యూనికేషన్ గ్రంధాన్ని మంగళవారం ఆ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య గోపాల్ రెడ్డి , రిజిస్ట్రార్ టి.కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రచయిత దండా రవీందర్ రెడ్డి మాట్లాడుతూ. ఈ పుస్తకము ఇంగ్లిష్ భాష నేర్చుకునేవారికి,పోటీ పరిక్షలకు సిద్ధాపడే వారికి, కమ్యునికేషన్ స్కిల్స్ నేర్చుకునే వారికి రిఫరెన్స్ బుక్ గా ఉపయోగపడుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ అరుణ ప్రియ,ఓఎస్డీ ప్రొఫెసర్ అల్వాల రవి,ఆర్ట్స్ కళాశాల అకాడమిక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ చింత శ్యాంసుందర్, అకడమిక్ ఆడిట్ సెల్ డైరక్టర్ కొప్పుల అంజిరెడ్డి , ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ మద్దిలేటి, ఐ ఖ్యు ఏ సి డైరక్టర్ డాక్టర్ శ్రీదేవి, కామర్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఆకుల రవి మరియు ఆంగ్లవిభాగా అధ్యాపకులు నవీన్,డాక్టర్ ప్రవీణ్ , శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల కబడ్డీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ-పెద్దవూర

మండలంలోని తుంగతుర్తి గ్రామంలో శ్రీ పార్వతి సమేత స్వయంభూమేశ్వర స్వామి జాతరలో భాగంగా నిర్వహిస్తున్న తెలుగు రాష్ట్రాల స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ఉమ్మడి జిల్లా ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి ప్రారంభిచారు.ఈ సందర్భంగా క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు అనంతరం మాట్లాడుతూ క్రీడాకారులు క్రమశిక్షణతో క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు.క్రీడల్లో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని తెలిపారు.విద్యార్థులు రోజూ నచ్చిన క్రీడలో సాధన చేసి క్రీడా నైపుణ్యాన్ని పెంచుకోవాలని కోరారు.నేటి పోటీ ప్రపంచంలో చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే క్రీడా ప్రశంసా పత్రాలతో ఉన్నత విద్య, ఉద్యోగావకాశాలను పొందవచ్చని తెలిపారు.మంచి శాంతియుత వాతావరణంలో పోటీలు నిర్వహిచాలని కమిటీ సభ్యులకు సూచించారు.

విద్యార్థుల పఠనా సామర్థ్యం పెంచేవిధంగా వుండాలి

నవతెలంగాణ-పెద్దవూర

విద్యార్థుల పఠనా సామర్థ్యం పెంచే విధంగా ఉండాలని జిల్లా సెక్టోరియల్ అధికారి సరిత తెలిపారు.మంగళవారం మండలకేంద్రంలోని కస్తూర్బాగాంధీ పాఠశాలను ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు.ఈసందర్భంగా తరగతి గదులు,భోజనశాల,విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు అనంతరం మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో సొంత పిల్లల్లాగా చూసుకొని ప్రయోజకులుగా తయారు చేయాలన్నారు.ఇంటర్ బోధిస్తున్న అధ్యాపకులు చాలా సీరియస్‌గా తీసుకుని ఎంసెట్ పరీక్షను సన్నద్ధం చేయాలని ఆదేశించారు.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేజీబీవీ పాఠశాలను సందర్శించి సమస్యలు తెలుసుకున్నామని, నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి శ్రీనివాస్, కేజీబీవీ పాఠశాల ఎస్ఓ జోష్న, టీచర్లు నాగలక్ష్మి, స్రవంతి,అరుణ,జ్యోతి,రోజా, రాణి, సరిత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులపై కపట ప్రేమ చూపిస్తున్న ప్రభుత్వం

నవతెలంగాణ-పెద్దవూర



ఎస్టీ కార్పొరేషన్ లోన్ల విషయంలో రాష్ట్ర ప్రభుత్వం గిరిజనులపై సవతి తల్లి ప్రేమ చూపుతుందని తెలంగాణ గిరిజనసంఘం జిల్లా సభ్యులు రమావత్ నరేష్‌నాయక్ అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో మాట్లాడుతూ నాలుగేండ్ల నుంచి ఒక్క గిరిజనులకు కూడా ఎస్టీ కార్పొరేషన్ లోన్లు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వలేదని తెలిపారు.గతేడాది పెద్దవూర మండలానికి 83 లక్షల సబ్సిడీ ఎస్టీ కార్పొరేషన్ లోన్లు వచ్చాయని, ప్రతి గ్రామం నుంచి అర్హులైన వారిని గుర్తించి బ్యాంకుల మేనేజర్ల ఇంటర్వ్యూల కూడా నిర్వహించారన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బాణావత్ శివ,జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామ్, మండల ఉపాధ్యక్షురాలు రమావత్ మంత్రిబాయి, రమావత్ సీతారాంనాయక్, శర్మన్, సంతోష్, రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

గుడిపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి

చారిత్రాత్మక నేపథ్యం కలిగి, మండల ఏర్పాటుకు కావాల్సిన అన్ని వసతులతో మండలంలోని మేజర్ గ్రామపంచాయతైన గుడిపల్లి గ్రామాన్ని, ప్రతిపాదిత గ్రామాలతో కలుపుకొని నూతన మండలంగా ఏర్పాటు చేయాలని గుడిపల్లి మండల సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు మంగళవారంతో 184 రోజులు పూర్తి చేసుకున్నాయి.సందర్భంగా దేవరకొండ జిల్లా సాధన సమితి సభ్యులు అశోక్ రాథోడ్,మోహన్,గిరిజన సంఘాల జేఏసీ కన్వీనర్ అఖిల్ సంఘీభావం తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శీలం శేఖర్‌రెడ్డి,ఉపసర్పంచ్ బోడ లక్ష్మమ్మ, మండల సాదన సమితి సభ్యులు అర్వపల్లి నర్సింహ, బోయ సుధాకర్‌రెడ్డి, యర్ర యాదగిరి, ఎర్ర వెంకటేశ్వర్లు, శ్రీను, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

నవతెలంగాణ-పెద్దఅడిశర్లపల్లి



తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికి తాగు నీరు సరపరా చేసే కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని రైతుసంఘం జిల్లా కార్యదర్శి నాగిరెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం మండలంలోని కోదండపురం నీటిశుద్ధి కేంద్రం వద్ద మిషన్ భగీరథ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఐక్య క్యారాచరణ కమిటీ నల్గొండ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నాలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 6న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రవ్యాప్త మహాధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.కార్మిక సమస్యలు పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రం వెంకటేశం,దేవరకొండ నియోజకవర్గం ప్రధానకార్యదర్శి ఎండి నవాబు, మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, మిషన్ భగీరథ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ 98వ అవిర్భావ దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-డిండి

భారత కమ్యూనిస్టు పార్టీ 98వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శేషాయికుంట గ్రామంలో ఘనంగా నిర్వహించారు.సీనియర్ నాయకులు చంద్రయ్య జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర నాయకులు రమావత్ అంజయ్యానాయక్ మాట్లాడారు.పేదల ప్రజల కోసం నిత్యం పోరాటం చేస్తున్న ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనన్నారు.తదనంతరం గ్రామ శాఖను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యదర్శిగా ఓర్సు తిరుపతయ్య, సహాయ కార్యదర్శిగా వరికుప్పల(బండి) చంద్రయ్యలను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి శ్రీరామదాసు కనకాచారి, మండల సహాయకార్యదర్శి బొల్లె శైలేష్, ఏఐవైఎఫ్ నల్లగొండ జిల్లా సహాయకార్యదర్శి ఎనమల్ల నవీన్,ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి నూనె వెంకటేశ్వర్లు, తవక్లాపూర్ కార్యదర్శి వంకేశ్వరంచక్రి, గ్రామశాఖ కార్యదర్శి ఇదమయ్య పాల్గొన్నారు.

వ్యాసరచన పోటీల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ప్రపంచ మధుమేహ దినోత్సవ సందర్భంగా నవంబర్ 14న విజయవాడలో విజెఆర్ డయాబెటిక్ సెంటర్లో నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పట్టణానికి చెందిన శ్రీ చైతన్య పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థులు సత్తా చాటి ఉతీర్ణత సాధించాడని ఆ పాఠశాల ప్రిన్సిపాల్ కె.సుజిత మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ఆమె అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మెన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, జోనల్ డీన్ సత్యనారాయణ, బ్రాంచి ఇన్‌చార్జి మంగిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కస్తూర్బాగాంధీ ఎస్ఓపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర కస్తూర్బాగాంధీ ఎస్ఓపై అధికారులు చర్యలు తీసుకోవాలని లంబాడీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు రమావత్ సకృనాయక్ డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మండలకేంద్రంలో విలేకర్లతో మాట్లాడుతూ కస్తూర్బాపాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య ,నాణ్యమైన భోజనం అందించడంలో ప్రిన్సిపాల్ విఫలమయ్యారన్నారు.పిల్లలకు వారానికి ఐదుసార్లు గుడ్లు పెట్టాల్సిఉండగా రెండుసార్లు మాత్రమే పెడుతున్నారని ఆరోపించారు.నెలకు నాలుగు సార్లు చికెన్ పెట్టాల్సి ఉండగా రెండు సార్లు మాత్రమే పెడుతున్నారని ఆరోపించారు. నెలకు ఒకసారి మటన్ పెట్టాల్సి ఉండగా ఇప్పటివరకు మటన్ పెట్టిన దాఖలాల్లే వన్నారు.ఎంపీహెచ్‌డబ్ల్యూ ఫస్టియర్, సెకండియర్ పిల్లలకు నాగర్జునసాగర్ ప్రభుత్వ హాస్పిటల్లో ట్రైనింగ్‌కు నెలరోజుల పాటు తీసుకెళ్లాలన్నారు.కానీ ప్రిన్సిపాల్ 8 రోజులు మాత్రమే తీసుకొని వెళ్లి నెల రోజులు వెళ్లినట్టు రికార్డులు రాసుకున్నారన్నారు.అలాగే ప్రాక్టికల్స్ మెటీరియల్ ఆల్‌ఇన్‌వన్,డ్రెస్సులకు అని చెప్పి ఒక్కో విద్యార్థి వద్ద రూ.2500 తీసుకుంటున్నట్టుగా తన దృష్టికి వచ్చిందన్నారు. రూపాయలు తీసుకున్నారని ఆరోపణలు చేశారు.ఉన్నతాధికారులు తనిఖీకి వస్తే తాము చెప్పినట్టు వారికి చెప్పాలని ప్రిన్సిపాల్ విద్యార్థులను బెదిరిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో రాజునాయక్, వెంకటేష్‌నాయక్, వాలానాయక్, అశోక్, చంటి, నాగేశ్వర్‌రావు పాల్గొన్నారు.

మీలా సేవలు మరువలేనివి

నవతెలంగాణ-సూర్యాపేట

స్వాతంత్ర్య సమర యోధుడు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, మున్సిపల్ మాజీ చైర్మెన్ మీలా సత్యనారాయణ సమాజానికి చేసిన సేవ మర్చిపోలేనిదని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.కాంగ్రెస్ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీలా జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో మీలా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించి మాట్లాడారు.మీలా సత్యనారాయణ ప్రముఖ పారిశ్రామికవేత్తగా సుధాకర్ పీవీసీ పైపుల కంపెనీ సంస్థల చైర్మెన్‌గా,మున్సిపల్ చైర్మెన్‌గా, సుధాబ్యాంక్ చైర్మెన్‌గా, లయన్స్ కంటి ఆస్పత్రి చైర్మెన్‌గా, మారుతీ విద్యా నికేతన్ అధినేతగా, సంఘ సేవకునిగా పలు రకాలుగా సమాజానికి సేవలందించిన వ్యక్తిగా చిరస్థాయిగా నిలిచిపోతారని చకిలం కొనియాడారు.మీలా జీవితం, సాధారణ జీవన విధానం నేటి యువతకు ఆదర్శమన్నారు.పట్టుదల, ఏకాగ్రత, కష్టపడే తత్వం ఉంటే మనిషి ఉన్నతస్థానాన్ని అధిరోహించవచ్చని అనడానికి మీలా జీవితం చక్కటి ఉదాహరణ అన్నారు.పారిశ్రామికవేత్తగా మోక్షగుండం విశ్వేశ్వరయ్య అవార్డు, స్వాతంత్ర్య సమర యోధుడిగా రాష్ట్రపతి అవార్డుతో పాటు సమాజసేవలో ఎన్నో అవార్డులు అందుకున్న మీలా సత్యనారాయణ ధన్యజీవి అని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంజద్‌అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కక్కిరేణి శ్రీనివాస్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చింతమళ్ళ రమేష్, జిల్లా కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు ఆలేటి మాణిక్యం, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శులు నాగులవాసు, రుద్రంగి రవి, నాగునాయక్, రవినాయక్ పాల్గొన్నారు.

మూతబడిన రైస్‌మిల్లులను తెరవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

పట్టణంలో మూతబడిన రైస్‌మిల్లులను వెంటనే తెరవాలని హమాలీ కార్మికసంఘం గౌరవ అధ్యక్షుడు మేకల నాగేశ్వరరావు అన్నారు.మంగళవారం బీఆర్ఎస్‌కేవీ కార్యాలయంలో చింతకాయల మల్లయ్య ఉపాధ్యక్షుడు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు రైస్ మిల్లుల యజమానులు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ తమ స్వార్థప్రయోజనాల కోసం రైస్‌మిల్లులను మూత వేస్తున్నారన్నారు. దీనివల్ల ఆ మిల్లులపై ఆధారపడ్డ కూలీలు, కార్మికులు, డ్రైవర్లు, ఇతర సిబ్బంది వీధిన పడ్డారన్నారు.అనేక కిలోమీటర్ల నుండి ఉపాధి కోసం వచ్చి రైస్‌మిల్లులో ఏండ్ల కొద్దిగా పని చేస్తున్న కార్మికులు ఈ నిర్ణయం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారన్నారు.బీఆర్ఎస్‌కేవీ నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ మాట్లాడుతూ మిల్లర్లు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారన్నారు.ఈవిషయాన్ని సంబంధిత ప్రభుత్వాధికారి దృష్టికి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి దృష్టికి తీసుకెళ్తామన్నారు.అదేవిధంగా రేపు రైస్‌మిల్లుల ముందు జరిగే ధర్నా కార్యక్రమంలో కార్మికులంతా పాల్గొని తమ ఐకమత్యాన్ని చాటాలన్నారు.ఈ కార్యక్రమంలో పార్థబోయిన గురువయ్య, మన్యం పెదనాగేశ్వరరావు, ఎం.చిన్ననాగేశ్వరరావు ,వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

రైతుబంధు సమితి క్యాలెండర్ ఆవిష్కరణ


నవతెలంగాణ-సూర్యాపేట

రైతుబంధు జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంట కండ్ల జగదీశ్వర్ రెడ్డి రైతుబంధు సమితి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులు ఎస్కే రజక్, సూర్యాపేట మండల రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ కెక్కిరేణి నాగయ్య గౌడ్, రాష్ట్ర సభ్యులు గుడిపూడి వెంకటేశ్వరరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు, జిల్లా సభ్యులు మాలి కవిత, తూముల ఇంద్రసేనారావు, పొదిళ్ల నాగార్జున, మండల వ్యవసాయ శాఖ అధికారులు జానిమియా, సందీప్, ఆశ, దివ్య, వికాస్, పాటిల్, వెంకటేశ్వర్లు, రైతుబంధు సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన రంగస్థల సంక్షేమసంఘం కళాకారులు

నవతెలంగాణ-చింతలపాలెం

మండలకేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ కోదండ రామాలయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమంలో మంగళవారం హుజూర్‌నగర్ రంగస్థల సంక్షేమసంఘం కళాకారులు అలరించారు. విగ్రహాల ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు.హుజూర్‌నగర్ రంగస్థల కళాకారుల సంక్షేమ సంఘం అధ్య క్షులు, సీనియర్ కళా కారులు దొంతగాని సత్య నారాయణ కళా బృందం వివిధ రకాల వేషా ధారణలతో, నృత్యా లతో భక్తులను అలరించారన్నారు.దేవతామూర్తుల వేష ధారణలు,నృత్య ప్రదర్శనలు ప్రజలను ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు కళాకారులను అభినందించి వారిని సత్కరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ కళాకారులు జొన్నలగడ్డ గోవింద్,సోమగాని రామన్న, సైకిల్‌షాప్ వెంకటేశ్వర్లు,గొట్టిముక్కల రాములు, శ్రీను, రమేష్, రజిని పాల్గొన్నారు.



అనాథలకు ఇచ్చిన హామీలపై దశలవారీగా పోరాటం

నవతెలంగాణ-కోదాడరూరల్

అనాథలకు ఇచ్చిన హామీలపై దశలవారీగా పోరాటం చేస్తామని మహాజన సోషలిస్టు పార్టీ, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తెలిపారు.మంగళవారం పట్టణంలోని స్థానిక త్రివేణి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల మావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పిస్తామని అనేక ఎన్నికల్లో హామీలు ఇచ్చి నేటి వరకు హామీలను అమలు చేయకుండా మాదిగలను మోసం చేసిందని ఆరోపించారు.లోక్‌సభలో, రాజ్యసభలో సంపూర్ణ మెజారిటీ ఉన్న అనేక బిల్లులను ఆమోదిస్తూ 24 గంటల్లోనే చట్టాలు చేస్తూ మాదిగల సమస్యల పట్ల మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు.ఫిబ్రవరి 13న మోడీ రాక సందర్భంగా జరిగే జాతీయ రహదారి దిగ్బంధంలో మాదిగ, మాదిగ ఉపకులాలు, యావత్తు జాతి రోడ్డెక్కి రహదారి దిగ్బంధనాన్ని విజంతం చేయాలని పిలుపునిచ్చారు.తెలంగాణ, ఏపీలో ఉద్యోగ నోటిఫికేషన్లు వస్తున్న సందర్భంగా వర్గీకరణ జాప్యం జరుగుతున్నంత కాలం మాదిగలు నష్టపోతున్నారని, వర్గీకరణ జరిగితేనే మాదిగలకు న్యాయం జరుగుతుందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మానవతా దృష్టితో చూడాల్సిన అంశాల పట్ల కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఫిబ్రవరి 15 నుంచి అన్ని జిల్లా కేంద్రాల్లో అనాథల హరిగోస పేరుతో నిరసన దీక్షలు చేపట్టి వారికి ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు.ఈ సమావేశంలో ఎంఎస్పీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఏపూరి రాజుమాదిగ, ఎంఎస్పీ జిల్లా నాయకులు వడ్డేపల్లి కోటేష్, సిద్దెల శ్రీను, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు



కొండపల్లి ఆంజనేయులు, కొత్తపల్లి అంజయ్య, వడ్డేపల్లి రామకృష్ణ, పుల్లూరి ఎసోబు, లంజపల్లి శ్రీను, ఎమ్మార్పీఎస్ మండలఇన్‌చార్జి పిడమర్తి వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల ఇన్‌చార్జి మల్లెపంగు సూరిబాబు, నడిగూడెం ఇన్‌చార్జి దున్న అభిమన్యు, ఎమ్మార్పీఎస్ పట్టణ నాయకులు ఏపూరి సత్యరాజు, ఎంఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు దొడ్డేలగోపి, బండి చిన్నకోటయ్య,పిడమర్తి చిన్నవెంకటరావు, తాళ్లపాక బాబు, పిడమర్తి మధు, రోశయ్య, కలకొండ గురు ప్రసాద్, దున్న గోపి, ఏసు రాజు తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియం చేసుకోండి

నవతెలంగాణ-తుంగతుర్తి

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారి డాక్టర్ నాగునాయక్ కోరారు.మంగళవారం మండలపరిధిలోని బాపన్‌బాయితండా, దుబ్బతండా గ్రామ పంచాయతీలలో కంటి వెలుగు కార్యక్రమంపై అవగాహన కల్పించి మాట్లాడారు.ఈ మేరకు ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ ఉదయ,ప్రణవి,డాక్టర్ శ్రవణ్‌కుమార్, ఎంపీపీ కవితా రాములుగౌడ్,తాటికొండ సీతయ్య, ఎంపీటీసీ కేతిరెడ్డి లతావిజయకుమార్‌రెడ్డి,హెచ్ఈఓ సముద్రాల సూరి, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమయ్యచారి,యాదగిరి,భారతి పాల్గొన్నారు.



విద్యార్థులకు నిత్యావసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-తిరుమలగిరి

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్షల సమయం దగ్గర పడుతుండడంతో విద్యార్థులు రోజు ఉదయం 8 గంటలకు పాఠశాలకు వస్తుండటంతో ఉదయం పూట అల్పాహారం చేసి రాలేక ఇబ్బందులు పడుతున్నారన్న విషయాన్ని హంస ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లగా ఆ ఫౌండేషన్ చైర్మెన్ చెరుకు లక్ష్మీ సుధాకర్ 3 నెలలకు సరిపడా నిత్యావసర వస్తువులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు ఫత్తేపురం విజయ్, ఉద్యమకారుల తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు పోరెల్ల విప్లవకుమార్, మెడబోయిన వెంకన్నయాదవ్, గణేష్ ముదిరాజ్, సాగర్‌చంద్ర, బల్లె రాజు, మెడబోయిన రాజుయాదవ్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ లింగస్వామియాదవ్, తదితరులు పాల్గొన్నారు.

మృతి చెందిన కార్యకర్తలకు ఆర్థికసాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన తల్లోజు వసంతాచారి, మారగోని మల్లయ్య అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న రైతుబంధు సమితి మండలకన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి, ఏడుదోడ్ల ప్రభాకర్ ఇరువురి కుటుంబ సభ్యులను పరామర్శించారు.మృతదేహాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు.అంత్యక్రియల నిమిత్తం ఇద్దరి కుటుంబసభ్యులకు రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.వారి వెంట ఎంపీటీసీ బెక్కం రమేశ్, ఉపసర్పంచ్ ఆవుల వెంకటయ్య, వార్డు సభ్యులు గడ్డిపుల్లయ్య, పగిళ్ల అంజయ్య, సురిగి నరసింహ, బాల్దురి రాము, దుబ్బ జనార్ధన్, కృష్ణయ్య, నల్లపు మల్లయ్య, ఉరిపాక నర్సింహ, దుబ్బ నర్సింహ, బుషిపాక రమేష్ తదితరులు ఉన్నారు.

కంటివెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-మునగాల

రేపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మంగళవారం సీతానగరం గ్రామంలో కంటి వెలుగు వైద్య శిబిరం నిర్వహించారు.హెల్త్ సూపర్వైజర్ వినోద, హెల్త్ అసిస్టెంట్ లింగంరామకృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని సర్పంచ్ పుల్లూరుఉపేందర్ ప్రారంభించి మాట్లాడారు.కంటి సమస్యలు ఉన్నవారు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మొత్తం120 మందికి పరీక్షలు నిర్వహించామని వై ధ్యాధికారులు తెలిపారు.ఎక్కువగా దగ్గర చూపు సమస్యతో బాధపడుతున్న 32 మందికి రీడింగ్ కళ్లద్దాలు పంపిణీ చేశామన్నారు.12 మందికి ఆపరేషన్ అవసరమని గుర్తించామన్నారు.28మందికి చుక్కల మందు అందజేశామన్నారు.ఈ కార్యక్రమంలో క్యాంప్ మెడికల్ ఆఫీసర్ బి.వైష్ణవి, హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్,ఏఎన్ఎంలు పద్మ, పావని, శిరీష,ఆశావర్కర్లు నాగమ్మ, జ్యోతి, భాగ్యలక్ష్మి, సుధారాణి, లక్ష్మీ మాణిక్యమ్మ,ఉపసర్పంచ్ ప్రియాంక, పంచాయతీ కార్యదర్శి శ్వేత పాల్గొన్నారు.

ఫోర్స్‌ట్రావెల్స్, మోనోబస్సును ప్రారంభించిన మున్సిపల్ వైస్‌చైర్మెన్

నవతెలంగాణ-తిరుమలగిరి

మున్సిపాలిటీలో అంబేద్కర్‌నగర్ దళితబంధు స్కీం ద్వారా ఫోర్స్ ట్రావెలర్ మోనోబస్,ఫోర్స్ ట్రావెలర్ బస్సులను, షిఫ్ట్ డిజైర్ కారును మున్సిపల్ వైస్‌చైర్మెన్‌ను సంకేపల్లి రఘునందన్‌రెడ్డిని మంగళవారం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరింద్ పురుషోత్తం,వార్డు కౌన్సిలర్ ఫత్తేపురం సరితనాగార్జున, రైతుసమన్వయ మండల కోఆర్డినేటర్ సంకేపల్లి నరోత్తమరెడ్డి, ఫణికెర సోమయ్య,పెరమాళ్ళ చిన్ని, గంటా యాకోబు,చింతపల్లి విజయ్, చింతపల్లిసురేష్, మద్దెల దిలీప్, పిల్లి రమేష్,పిల్లి సామేలు, గంట సామేల్, బొప్పాని శ్రీనివాస్, కందుకూరి సోమేశ్, గోపాలదాస్ రంజిత్ పాల్గొన్నారు.



బాల్యవివాహాలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

నవతెలంగాణ-పెద్దవూర

బాల్యవివాహాలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా బాలల రక్షణ అధికారి రమణి అన్నారు.మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా మండలంలోని తుంగతుర్తి,రామన్నగూడెం అంగన్‌వాడీకేంద్రాలలో బేటీబచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని వివరించారు. బాలికల సంరక్షణలో భాగంగా ప్రభుత్వం చైల్డ్‌లైన్ ఆధ్వర్యంలో 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌ను ప్రవేశపెట్టిందన్నారు.వారికి ఎటువంటి ఆపద ఏర్పడినా సమాచారం అందిస్తే వెంటనే సంబంధిత సిబ్బంది సాయాన్ని, న్యాయాన్ని పొందవచ్చున్నారు.ఈ కార్యక్రమంలో అనుముల ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్‌వైజర్ గౌసియాభేగం, సర్పంచ్ మెండే విష్ణుప్రియ సైదులు,ఉపసర్పంచ్ గోపమ్మ వెంకట్‌రెడ్డిభారతి, ఆశావర్కర్,అంగన్‌వాడీ టీచర్లు పద్మ,రమణ,గర్భిణులు, బాలింతులు పాల్గొన్నారు.

పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తు ఏర్పాట్లపై సమీక్ష

నవతెలంగాణ-సూర్యాపేట

ఫిబ్రవరి 5 తేదీ నుండి జరగనున్న దురాజుపల్లి పెద్దగట్టు జాతర పోలీసు బందోబస్తు, పోలీసు ఏర్పాట్లకు సంబంధించి ఎస్పీ రాజేంద్రప్రసాద్ మంగళవారం స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు.జాతరకు వచ్చే భక్తుల భద్రత, జాతర భద్రత, ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, ట్రాఫిక్ పునరుద్ధరణ, పార్కింగ్ ప్రదేశాలు, వాహనాల మళ్లింపుచర్యలు, బారికేడింగ్స్ ఏర్పాటు, పోలీసు కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ సెంటర్స్, క్యూ లైన్స్ ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటును గురించి చర్చించారు.వీఐపీ బందోబస్తు, సిబ్బంది బస మొదలగు అంశాలపై సమీక్ష నిర్వహించి అధికారులకు సలహాలు, సూచనలు అందించారు.ప్రణాళిక ప్రకారం పని చేయాలని, ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు.ప్రజలకు, భక్తులకు ఇబ్బందులు కలగకుండా, అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రజలు, భక్తులు పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలన్నారు.ఈ సమావేశంలో డీఎస్పీ నాగభూషణం,సీఐ సోమ్‌నారాయణ్‌సింగ్, స్పెషల్ బ్రాంచి ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్,మునగాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆంజనేయులు,ఎస్సైలు విష్ణుమూర్తి, సాయిరాం, మధు,యాదవేందర్‌రెడ్డి, శ్రీకాంత్ పాల్గొన్నారు.